teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 274 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 9 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి నిధులు రావాలి

కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన డెప్యూటీ సీఎం బట్టి



02

## 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో తొలిసారి బీజేపీ విజయం

ఆమ్ ఆద్మీ పార్టీ దశాబ్దాల పాలనకు "బీజేపీ" ముగింపు

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న బీజేపీ పార్టీ

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన ప్రధానమంత్రి

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం దిశగా సాగింది. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ దశాబ్దాల పాలనకు ముగింపుపలికి 27 ఏళ్ల తర్వాత తొలిసారి బీజేపీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. ఇక ఈ ఎన్నికల్లో ఆప్ అగ్ర నేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, తదితరులు ఓటమి పాలయ్యారు. తాజాగా



## సీఎం రేవంత్ రెడ్డితో మున్సిపల్ ఉన్నతాధికారుల సమావేశం

పలు ప్రాజెక్టులపై సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. గ్రేటర్ హైదరాబాద్‌లో చేపడుతున్న పలు ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. మీరాలం చెరువుపై నిర్మిస్తున్న బ్రిడ్జిపైన అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. 90 రోజుల్లో బ్రిడ్జి డీపీఆర్ పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు

మిగతా 2 లో






02

### స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు

జిల్లాకు పది మంది మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్

అధికారులకు శిక్షణ ఇవ్వనున్న రాష్ట్ర ఎన్నికల సంఘం




02

### క్షేత్రస్థాయిలో బీసీ వర్గాల న్యాయపోరాటానికి బీఆర్ఎస్ కార్యాచరణ

ఈ మేరకు రంగం సిద్ధం చేస్తున్న గులాబీ పార్టీ

బీసీ వర్గాలను చైతన్యం చేసే దిశగా ఉండనున్న కార్యాచరణ



02

### ఆమ్ఆద్మీ పరాజయానికి బీఆర్ఎస్ భస్మాసుర హస్తమే కారణం

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సంచలన వాఖ్యలు


# రాష్ట్రంలో తగ్గిన అటవీ విస్తీర్ణం.. పెరిగిన పచ్చదనం

13 జిల్లాల్లో తగ్గినా.. 20 జిల్లాల్లో పెరుగుదల

మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 100 చ.కిమీ.లు తగ్గిన అటవీ విస్తీర్ణం

పోడు భూములకు పట్టాల జారీయే కారణం

ఫారెస్ట్ సర్వే రిపోర్ట్-2023లో ఆందోళనకర గణాంకాలు



తెలంగాణ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం మళ్లీ తగ్గినట్లు ఫారెస్ట్ సర్వే రిపోర్ట్-2023 లో తేలింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేపట్టిన హరితహారం, వనమహోత్సవం కార్యక్రమాలతో రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం క్రమంగా పెరుగుతూ వచ్చింది. అయితే పోడు భూములకు పట్టాలు జారీ చేసిన తర్వాత నుంచి అడవులు తగ్గటం మొదలైందని రిపోర్ట్‌లో వెల్లడైంది.

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): 13 జిల్లాల్లో తగ్గుదల హరితహారంతో రాష్ట్రంలో మోస్తరుగా ఉన్న అడవులు చిక్కబడడం మొదలైంది. 2015లో 511 చ.కి.మీ.లు ఉన్న దట్టమైన అడవులు 2021 నాటికి 1,623 చ.కి.మీ.కు పెరిగాయి. అదే కాలంలో బహిరంగ అడవుల విస్తీర్ణం 7,477

మిగతా 2 లో



## ఘనంగా కాళేశ్వరంలో రెండో రోజు కుంభాభిషేక మహోత్సవం

నేడు కాళేశ్వరాలయానికి రాష్ట్ర మంత్రుల రాక



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో శనివారం రెండో రోజు మహా కుంభాభిషేక

మిగతా 2 లో

## కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియకు బ్రేక్.. ఫేక్

అసత్య ప్రచారం అంటూ స్పందించిన సీఈవో

ప్రక్రియ నిలుపుదలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం



02



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు సున్నా సీట్లు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా

హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల్లో మాకు సున్నా సున్నా అని ఎగతాళి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కు కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గాడిద గుడ్డు సున్నా సీట్లు దక్కాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఐరన్ లెగ్ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ప్రచారం చేసి కాంగ్రెస్ ను ఓడించగా ఢిల్లీ

మిగతా 2 లో

## తెలంగాణలో ఎప్పటికీ బీజేపీ అధికారంలోకి రాదు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన టీపీసీసీ చీఫ్



హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. ఢిల్లీ ఫలితాలను చూసి ఇక్కడ బీజేపీ నాయకులు అమితానంద

మిగతా 2 లో

## టీజీ ఈసీఈటీ సెట్, లాసెట్, పీజీఎల్ సెట్ షెడ్యూల్ విడుదల

ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): టీజీ ఈసీఈటీ సెట్, టీజీలాసెట్, పీజీఎల్ సెట్ షెడ్యూల్ విడుదల చేస్తున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ మేరకు

మిగతా 2 లో



## ఢిల్లీలో బీజేపీ అధికారానికి ప్రజల స్పష్టమైన తీర్పు

ఎంపీ ఈటెల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని అక్కడ ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. శనివారం ఈటెల రాజేందర్

మిగతా 2 లో

# రాష్ట్రంలో తగ్గిన అటవీ విస్తీర్ణం.. పెరిగిన పచ్చదనం

మొదటి పేజీ తరువాయి

చ.కి.మీ.ల నుంచి 10,471 చ.కి.మీ.కు పెరిగింది. అయితే, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు పోడు భూములకు పట్టాలు జారీ చేయడంతో వనాల పెరుగుదలకు బ్రేక్ పడినట్లయింది. మొత్తం 33 జిల్లాలకుగాను 13 జిల్లాల్లో అటవీ విస్తీర్ణం తగ్గిపోయింది. 20 జిల్లాల్లో పెరుగుదల నమోదైంది. మొత్తంగా 2021 నాటి గణాంకాలతో పోలిస్తే 2023 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 100 చ.కి.మీ.లు అటవీ విస్తీర్ణం తగ్గింది. అగ్నిప్రమాదాలు, స్మగ్లర్ల నుంచి ముప్పు ఉన్నప్పటికీ అడవులు తగ్గిపోవడానికి పోడు సాగే ప్రధాన కారణమని అటవీశాఖ అధికారులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు గడిచిన పదేళ్లలో హరితహారం, వన మహోత్సవాలతో అడవులు తక్కువగా ఉన్న జిల్లాలో పచ్చదనం పెరిగింది. రోడ్ల పక్కన, ఖాళీ, ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ



కార్యాలయాలు, బంజరు భూములు, గుట్టలు, చెరువులు, కాల్వల వెంట, ప్రజల ఇళ్ల ప్రాంగణాల్లో మొక్కలు పెంపకం వల్ల ఈ జిల్లాల్లో పచ్చదనం మెరుగైంది. కనుమరగయ్యే దశలో ఉన్న మోస్తరు అడవులు ఉనికిని నిలుపుకోగలిగాయి. పదేళ్లలో హరితహారం, వన మహోత్సవాలతో అడవులు తక్కువగా ఉన్న జిల్లాలో పచ్చదనం పెరిగింది. రోడ్ల పక్కన, ఖాళీ, ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బంజరు భూములు, గుట్టలు, చెరువులు, కాల్వల వెంట, ప్రజల ఇళ్ల ప్రాంగణాల్లో మొక్కలు పెంపకం వల్ల ఈ జిల్లాల్లో పచ్చదనం మెరుగైంది. కనుమరగయ్యే దశలో ఉన్న మోస్తరు అడవులు ఉనికిని నిలుపుకోగలిగాయి.

## క్షేత్రస్థాయిలో బీసీ వర్గాల న్యాయ-పోరాటానికి బీఆర్ఎస్ కార్యాచరణ




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలకు చేస్తున్న అన్యాయంపై క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టేందుకు గులాబీ పార్టీ రంగం సిద్ధం చేస్తోంది. ఎన్నికల్లో బీసీలకు హామీలు ఇచ్చి, మాట తప్పిన తీరుపై బీసీ వర్గాలను మరింత చైతన్యం చేయాలన్న దిశగా పార్టీ కార్యాచరణ రూపొందించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో నేడు తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నేతలతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ, కులగణన పేరుతో ప్రకటించిన గణాంకాల్లో బీసీ వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కావాలనే బీసీ వర్గాల సంఖ్యను భారీగా తగ్గించిందని అభిప్రాయాన్ని ఇటీవలే కొంతమంది బీసీ నాయకులు కేటీఆర్ కు తెలపగా ఈ విషయంలో ప్రభుత్వంపై ఎలా పోరాటం చేయాలనే అంశంపై రేపటి సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అంశాన్ని కూడా చర్చకు తీసుకు రానున్నారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున బీసీ వర్గాలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలతోపాటు రాజకీయ అవకాశాలను, ఇచ్చిన పార్లమెంట్ అసెంబ్లీ సీట్లకు సంబంధించిన అవకాశాలను కూలంకషంగా చర్చించే అవకాశం ఉంది. బీసీలకు అండగా నిలబడేందుకు బీఆర్ఎస్ తరఫున తీసుకోబోయే కార్యాచరణపైనా విస్తృతంగా చర్చించే ఉద్దేశంతో కేటీఆర్ ఉన్నట్టు సమాచారం. కాగా ఈ సమావేశంలో పాల్గొనేందుకు పార్టీకి చెందిన బీసీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇప్పటికే ఆహ్వానాలు అందినట్టు తెలుస్తోంది.

## ఆమ్ఆద్మీ పరాజయానికి బీఆర్ఎస్ భస్మాసుర హస్తమే కారణం

హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ భస్మాసుర హస్తమే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ఆద్మీపార్టీ పరాజయానికి కారణమని మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం వెలువడ్డ ఢిల్లీ ఫలితాలపై కొండా సురేఖ స్పందించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, కేజ్రీవాల్‌ల లిక్కర్ స్కాం ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలకు దూరం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలనుద్దేశించి రాహుల్‌గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవి. ఈ అహంకారాన్ని అణచివేసేందుకే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పారు. అధికార పక్షమైన,ప్రతిపక్షమైనా కాంగ్రెస్ పార్టీది ఎప్పుడూ పోరాట పంథానే. కాంగ్రెస్ పార్టీ పరమోన్నత లక్ష్యం ప్రజా సంక్షేమమే అని కొండా సురేఖ అన్నారు.

## తెలంగాణలో ఎప్పటికీ బీజేపీ అధికారంలోకి రాదు

మొదటి పేజీ తరువాయి

పడుతున్నారని అన్నారు. తెలంగాణలో ఎప్పటికీ బీజేపీ అధికారంలోకి రాదని చెప్పారు. తెలంగాణలో తాము చేస్తున్న అభివృద్ధే కాంగ్రెస్ పార్టీకి రక్ష అని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలని అమలు చేస్తూ ప్రజల గుండెల్లో కాంగ్రెస్ సుస్థిర స్థానాన్ని సంపాదించిందన్నారు. ఈ సంక్షేమ పథకాలే మళ్లీ కాంగ్రెస్ ను గెలిపిస్తాయన్నారు. కేటీఆర్ పరిస్థితి విచిత్రంగా ఉందన్నారు మహేశ్ కుమార్ గౌడ్. బీజేపీని అభినందించలేక లో లోపల మురిసిపోతున్నారని అన్నారు. కేసీఆర్ కేటీఆర్ శకం ఈ రాష్ట్రంలో ముగుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా త్వరలోనే కాంగ్రెస్ మళ్ళీ పుంజుకుని తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48, ఆప్ 22 స్థానాల్లో గెలిచింది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది.

## విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి నిధులు రావాలి

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరారు. శనివారం ఢిల్లీలో సఫ్దర్ జంగ్ రోడ్డులోని నిర్మలాసీతారామన్ నివాసంలో ఆమెను కాంగ్రెస్ ఎంపీలు, అధికారులతో పాటు భట్టి విక్రమార్క కలిశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి వివిధ అంశాల్లో రావలసిన ఆర్థిక వనరులకు సంబంధించి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ అంశాలకు సంబంధించి రాసిన లేఖలను సైతం మంత్రికి అందజేశారు. వివిధ కార్పొరేషన్‌లు/ ఎస్ పీవీల ఋణ పునర్వ్యవస్థీకరణ విషయంలో ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రంగా ప్రయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. విభజన చట్టంలో పేర్కొన్న మేరకు రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశం పైన ఈ సందర్భంగా చర్చించారు. ఇరు రాష్ట్రాల పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. ఈ డిప్యూటీ సీఎం వెంట ఎంపీలు మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, తదితరులు ఉన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు "గాడిద గుడ్డు" సున్నా సీట్లు



మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీలో ప్రచారం చేసి విజయవంతంగా సున్నా సీట్లకు పడగొట్టాడని ఆ పార్టీ అడుగు నాశనమై ఖతమై పీకిందన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి, బీజేపీకి ఎవరైన అతిపెద్ద కార్యకర్త ఎవరైనా ఉన్నారా అంటే అది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మన రేవంత్ రెడ్డి మాత్రమేనని, అందుకు రాహుల్ గాంధీకి చప్పట్లు కొట్టాలన్నారు. దేశంలో ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందో అక్కడా బీజేపీని గెలిపిస్తున్నాడని రాహుల్ గాంధీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపైన ప్రజలు కోపంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు ప్రజల్లోకి వెళ్తే ప్రజలు కొట్టే పరిస్థితులున్నాయని సీఎం రేవంత్ రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదన్నారు. ప్రజలు తిడుతున్న తిట్లకి రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారన్నారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని, ఇంత దుర్మార్గమైన పాలన చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కు ఏమున్నదో ఆలోచించుకోవాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల మనుషులే కానీ చేతల ప్రభుత్వం కాదని అర్థమైందన్నారు. తెలంగాణ నలుమూలలో కాంగ్రెస్ పార్టీకి తీవ్రంగా వ్యతిరేకత నెలకొని ఉందన్నారు. రేవంత్ రెడ్డి పుణ్యమా అని తెలంగాణలో 15 ఏండ్లు కాంగ్రెస్ ఓట్లు అడిగే పరిస్థితి కూడా లేదని కాని మనం మాత్రం గెలుస్తామంటూ ఇంట్లో పడుకుంటే మళ్లా ఎప్పటిలెక్క మోసం జరుగుతుందన్నారు. లెక్కల్లో 8о8=16 కానీ తెలంగాణలో మాత్రం 8о8=0 అని జోగి జోగి రాసుకుంటే బూడిద రాలినట్టు 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచి తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్రం చెప్పినా ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీ నోరు మెదపలేదన్నారు. కానీ లోకసభలో గులాబీ దండు ఉండుంటే కేంద్రంతో కొట్లాడుతుండేనని చెప్పుకొచ్చారు. రేపు రానున్న స్థానిక సంస్థల్లో మన పార్టీ అభ్యర్థులను భారీగా గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కేటీఆర్ కోరారు.

## టీజీ ఈసీఈటీ సెట్, లాసెట్, పీజీఎల్ సెట్ షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగారంతో శనివారం సమావేశమై సెట్ కమిటీ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఇ. పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్.కె.మహ్మద్, టీజీసీహెచ్ఈ సెక్రటరీ శ్రీరాం వెంకటేష్, టీజీఈసీఈటీ సెట్ కన్వీనర్ పి.చంద్రశేఖర్, లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి, సెట్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. పీజీఎల్‌సీ సెట్-2025 సిలబస్‌లో స్వల్ప మార్పులు చేసినట్టు ఉన్నతవిద్యామండలి తెలిపింది. కాగా ఈ రెండు సెట్ ఎగ్జామ్స్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది.

### టీజీ ఈసీఈటీ షెడ్యూల్ తేదీలు

ఫిబ్రవరి 25న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆన్ లైన్‌లో దరఖాస్తుల సమర్పించేందుకు మార్చి 3 చివరి తేది కాగా, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఆలస్య రుసుముతో రూ.500లతో సాధారణ అభ్యర్థులకు రూ.900లతో ఏప్రిల్ 4 చివరి తేదీగా ప్రకటించారు. ఎగ్జామ్స్‌ను మే 12న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. డిప్లొమా, బీఎస్సీ డిగ్రీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు బీఈ, బిటెక్, బీఫార్మాలో ప్రవేశాల కోసం ఈ ఎగ్జామ్స్‌ను నిర్వహించనున్నారు.

### తెలంగాణ లాసెట్, పీజీ ఎల్ సెట్ షెడ్యూల్

లా కోర్సుల్లో ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యామండలి లాసెట్, పీజీ ఎల్‌సెట్ నోటిఫికేషన్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. ఫిబ్రవరి 25న నోటిఫికేషన్ విడుదల చేసి మార్చి 1 నుంచి మే 25వ తేదీ వరకు లేట్ ఫీజుతో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపింది. అదేవిధంగా జూన్ 6న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. మూడేళ్లు, ఐదేళ్లు ఎల్ఎల్బీ కోర్సులు, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సు లకు అర్హతలను పరిశీలించినట్టయితే మూడేళ్ల ఎల్ఎల్బీ కోర్సుల్లో ప్రవేశం కోరుకునే అభ్యర్థులు ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎల్ఎల్బీ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యను పూర్తి చేసి ఉండాలి. ఎల్ఎల్ఎం చేయాలనుకునే వారు డిగ్రీతో పాటు ఎల్ఎల్బీ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. మూడేళ్ల లా కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు, 5 ఏళ్ల ఎల్ఎల్ఎం కోర్సులకు సంబంధించి సాయంత్రం 4 గంటల నుంచి 5.30 వరకు ఎగ్జామ్స్ ను నిర్వహించనున్నారు ఉన్నారు. మరిన్ని వివరాల కోసం lawc-etadm.tsche.ac.in ను సంప్రదించాలన్నారు.

## ఢిల్లీలో బీజేపీ అధికారానికి ప్రజల స్పష్టమైన తీర్పు

మొదటి పేజీ తరువాయి



బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడుతూ ఇది ఢిల్లీ ప్రజల స్పష్టమైన తీర్పు అని తేల్చిచెప్పారు. ఢిల్లీ గల్లీలో దుర్గంధం చూస్తే అన్నం కూడా తినలేం. ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఈ తీర్పునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి 400 సీట్లు ఇవ్వనందుకు ప్రజలు బాధపడుతున్నారు. అందుకే ఆ తర్వాత జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం అందిస్తున్నారు ప్రజలు. ఢిల్లీలో కేజ్రీవాల్ బాగుపడ్డాడు తప్ప పేద ప్రజల బతుకులు మారలేదు. గల్లీ గల్లీలో లిక్కర్ షాపులు ఏర్పాటు చేశారు. ఢిల్లీని తాగుబోతు రాష్ట్రంగా మార్చిన ఘనత కేజ్రీవాల్‌ది. లిక్కర్ స్కాం తో ఢిల్లీ ప్రజలు తలదించుకున్నారు. ఢిల్లీ ప్రజల చేతిలో కేజ్రీవాల్,సిసోడియాలు చావుదెబ్బ తిన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదు. అన్ని ప్రాంతాల ప్రజలకు న్యాయం చేసే సత్తా మోదీ కే ఉందని ప్రజలు నమ్ముతున్నారు. తెలంగాణలో పదేళ్లు బీఆర్ఎస్ పాలన చూశాక వారికి పొరపాటున కూడా ఓటేయొద్దని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అతి తక్కువ కాలంలో వ్యతిరేకత మూటగట్టుకుంది. తొందర్లోనే ఢిల్లీ తీర్పు తెలంగాణలో రాబోతుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలపై బీజేపీ మాత్రమే కొట్లాడుతుందని ప్రజలు నమ్ముతున్నారు అని ఈటెల పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో మున్సిపల్ ఉన్నతాధికారుల సమావేశం

మొదటి పేజీ తరువాయి

ఇచ్చారు. 30 నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో అత్యంత ప్రముఖ ప్రాంతంగా మీరాలం బ్రిడ్జిని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. చిన్నపిల్లలను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జి పరిసరాలను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు. కాగా 2.425 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం అధికారులు మూడు ప్రతిపాదనలను చేశారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న కొత్త ఫ్లైఓవర్ల పై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం ఇచ్చారు. అంతేకాకుండా రోడ్ల వెడల్పు పైన పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. రెండు రోజుల్లో సమగ్ర సమాచారంతో రావాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో తొలిసారి బీజేపీ విజయం



మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. మానవ శక్తి మించింది ఏది లేదన్నారు. ఈ క్రమంలో బీజేపీ శ్రేణుల కృషిని ప్రధాని కొనియాడారు. అభివృద్ధి గెలిచింది సుపరిపాలన నెగ్గింది అని వ్యాఖ్యానించారు. బీజేపీకి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ ప్రజలందరికీ అభివందనాలు, శుభాకాంక్షలు తెలిపారు. మీ ఆశీస్సులు, అపారమైన ప్రేమ అందించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపుకుంటున్నా అన్నారు. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఢిల్లీ అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు. ఏ ఒక్క అంశాన్ని కూడా వదిలేయకుండా ఢిల్లీ ప్రజల జీవితాలను మెరుగు పరిచేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మలిచే కార్యక్రమంలో ఢిల్లీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

## ఘనంగా "కాళేశ్వరంలో" రెండో రోజు కుంభాభిషేక మహోత్సవం



మొదటి పేజీ తరువాయి

మహోత్సవ వేడుకలు కొనసాగాయి. ఈ సందర్భంగా వేద పండితులు ప్రాతః సూక్త మంత్ర పఠనం, ప్రాతఃకాల పూజలు, చండీ పారాయణం, సహస్ర ఘటాభిషేకం, మహా రుద్రాభిషేకం నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 3:30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు చండీ హోమం, ప్రదోషకాల పూజలు, హారతి, మంత్రపుష్పం, చతుర్వేద సేవలను నిర్వహించారు. ఈ పూజల్లో వివిధ ప్రాంతాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

### నేడు కాళేశ్వరాలయానికి రాష్ట్ర మంత్రుల రాక

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర మండలం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలో నిర్వహించనున్న మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు రానున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రానున్నట్లు తెలిసింది. ఈ మేరకు కన్నెపల్లి గ్రామంలో అధికారులు హెలిప్యాడ్ సిద్ధం చేస్తున్నారు.

## కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియకు బ్రేక్.. ఫేక్

హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియకు బ్రేక్ పడిందని వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై తెలంగాణ సీఈవో సుదర్శన్ రెడ్డి స్పందించారు. రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను నిలిపివేయాలని తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. టీవీ చానెల్స్‌లో ప్రసారవుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే ప్రజాపాలన, గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం తాజాగా ఆన్‌లైన్‌లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మీ సేవ ద్వారానే రేషన్ కార్డుల్లో పేర్ల చేర్పులు, మార్పులు చేసుకోవచ్చని తెలిపింది. కానీ అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను మాత్రం చేయలేదు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు కోసం ప్రజలు మీ సేవ సెంటర్‌కు వెళ్తే ఆ సర్వీసు అందుబాటులో లేదని చూపిస్తున్నది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

## ఆత్మకూరు బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు

ఆత్మకూర్ ఫిబ్రవరి 08 తీన్మార్ న్యూస్:- ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలలో ఘన విజయం సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ స్వామి వివేకానంద చౌక్ నందు బాణాసంచా కాల్చటం జరిగింది. అనంతరం అక్కడి నుంచి గాంది చౌక్ వరకు వూరేగింపుగా వెళ్లి బాణా సంచా కాల్చి స్వీట్ పంచిన కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, కొండాపురం రాము, విష్ణు వర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్,కే ఆనంద్, విజయ్, మహేందర్ రెడ్డి, లక్ష్మి నారాయణ, వడ్డే నరసింహ, మనోహర్, అశోక్, ఆంజనేయులు మున్సిపల్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## హస్తిన పీఠంపై బీజేపీ జెండా ఎగరవేసిన నరేంద్రుడి సైన్యం

### ఒక్కొక్కటిగా కమలం గూటికి చేరుతున్న రాష్ట్రాలు

### ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలలో బిజెపి ఘనవిజయం

### హర్షం వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



ఆత్మకూరు ఫిబ్రవరి 08 తీన్మార్ న్యూస్: హస్తినా పీఠంపై బీజేపీ జెండా ఎగరవేసిన నరేంద్రుడి సైన్యం ఒక్కొక్కటిగా కమలం గూటికి చేరుతున్న రాష్ట్రాలు మొన్న హర్యానా నిన్న మహారాష్ట్ర నేడు హస్తిన ఇలా ఒక్కొక్క రాష్ట్రం బీజేపీ ఖాతాలో చేరుతున్న వైన్యం చేసేదేమీ లేక కుదేలైన ప్రతిపక్ష పార్టీలు దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్, నరేంద్ర మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిండు అని చెప్పి గుంపు మేస్త్రి ఢిల్లీలో ఆర్భటంగా ప్రచారం చేసి తెలంగాణలో ఆరు గ్యారెంటీలు 66 హామీలు ఇచ్చేసినం అని జుట్టు మాటలు చెప్పి హస్తిర్ణ ప్రజలను మోసం చేయాలని తెలంగాణ రైతుల శాపానాలతో హస్తీలకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి కి ఢిల్లీ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడమే కాకుండా గాడిద గుడ్డు రూపంలో గుండు సున్నానే ఇచ్చారు. విశ్వ గురువుగా నరేంద్ర మోడీని ప్రపంచ దేశాలు కొనియాడుతుంటే నాకు ఎదురేలేదని నన్ను ఓడించాలంటే మోడీ మళ్ళీ జన్మించాలని విర్రవీగి లిక్కర్ స్కామ్ లో అవినీతి స్కామ్ లో ఇరుకపోయిన కేసరి వాళ్ళు ఓటమి చావి చూసి ఇంటి బాట పట్టారు ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి మరియు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని వారు అన్నారు. ఢిల్లీలో బిజెపి గెలుపు పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి వచ్చిన రిఫరల్ కేసులకు, ఫిజియోథెరపీ, వినికిడి లోపం ఉన్న వారికి మానసిక సమస్యలు ఉన్నవారికి, ఆరోగ్య సేవలు అందించాలని, అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమం రిఫరల్ చేసిన కేసులు అన్నింటిని ఆరోగ్య సేవలు విధిగా అందించాలని సమయపాలన పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డెంటల్ మెడికల్ ఆఫీసర్ వసుమతి,డైట్ మేనేజర్ విగ్నేశ్వర్, సైకాలజిస్ట్ నాగరాజు, స్పెషల్ ఎడ్యుకేటర్ గంగాధర్, ఆడియోలజిస్ట్ శిరీష, స్టాఫ్ నర్స్ మాలత, సోషల్ వర్కర్ బాలాజీ, రాజ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ చారిత్రాత్మక విజయం

### అంబరాన్నంటిన కాషాయ కార్యకర్తల సంబరాలు

### అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన



దేవరకద్ర ప్రతినిధి,ఫిబ్రవరి08(తీన్మార్ న్యూస్) : డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే దిల్లీ అభివృద్ధి సాధ్యమన్న విశ్వాసంతోనే భారతీయ జనతా పార్టీని దిల్లీ ప్రజలు ఆదరించారని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ యాదవ్ అన్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ శుభ అపూర్వ విజయం సాధించిందని కోరారు.గ్రామలలో బిజెపి పార్టీ నేతల సంబరాలు అంబరాన్నంటాయి. దిల్లీ పీఠాన్ని కమలనాథులు కైవసం చేసుకోవడంతో గ్రామ,మండలం పార్టీ కార్యకర్తలు, నేతలు ఆయా ప్రాంతాల్లో బాణాసంచా కాల్చి,మిఠాయిలు తినిపించుకోని,నృత్యాలు చూస్తూ బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా దాదాపు 27ఏళ్ల తర్వాత మళ్లీ బీజేపీ అధికారంలోకి రానుండడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.తెలంగాణలో కూడా అన్ని గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో బిజెపి విజయం గెలుపొందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు గౌడ్,వెంకటేశ్వర శెట్టి,కృష్ణ యాదవ్,భీమన్న,డీలర్ శీను,దుప్పల్లి కృష్ణ యాదవ్,రాము,భాస్కర్,మహేష్, నాగరాజు,శ్రీకాంత్,ప్రకాష్,రాములు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య కుంపటిగా డంప్ యార్డ్.. కరువైన నియంత్రణ

## గాడితప్పిన చెత్త నిర్వహణ

- డంపింగ్ యార్డులో మంటలు.. తెలీదంటున్న కార్యదర్శి
- మా పరిధిలోని చెత్త కాదు పురపాలిక అధికారులు
- అగ్నికి ఆహుతి అవుతున్న హరితహారం మొక్కలు
- విషవాయువులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న స్థానికులు
- గతంలో పరిస్కారం.. నేడు మళ్ళీ పునరావృతం
- ఒకవైపు ఇటుక బట్టీల కాలుష్యం.. మరోవైపు డంప్ యార్డ్ కాలుష్యం
- బ్రతికేదేలా.. స్థానికుల ఆవేదన



సూర్యాపేట, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామం ప్రజలకు డంపింగ్ యార్డ్ సమస్యగా తయారైంది. తరచూ ఈ యార్డ్ లో జరుగుతున్న అగ్ని ప్రమాదాల కారణంగా వ్యాప్తి చెందుతున్న పొగ, ఘాటైన వాసనలు దీనికి తోడు పక్కనే ఉన్న ఇటుక బట్టీల నుండి వచ్చే కాలుష్యం లతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.పక్కనే లక్షల రూపాయలు వెచ్చించి తడి చెత్త, పొడి చెత్తతో కంపోస్ట్ తయారు చేస్తామని షెడ్లు నిర్మించి నిరుపయోగంగా వదిలేశారని, కంపోస్ట్ తయారు చేస్తామని చెప్పి కేటాయించిన లక్షలాది రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే కోవిడ్ మూలంగా ప్రజలు శ్వాసకోస వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని, డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ వారికి మరింత సమస్యాత్మకంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యకం చేస్తున్నారు. చెత్తను మంట పెట్టకూడదన్న నిబంధన ఉన్నా అమలు కావడం లేదు. చెత్త అంతా ఓ చోట వేసి అగ్గి పెట్టేస్తున్నారు. కాలిన చెత్త నుంచి దుర్వాసన రావడంతో ప్రజలు, వాహనదారులు ఈ పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తరచూ గుర్తు తెలియని వ్యక్తులు రాత్రిళ్లు చెత్తను దహనం చేస్తున్నారని దీంతో అక్కడి ప్రజలు పలు దఫాలు పంచాయతీకి ఫిర్యాదు చేయగా ఓ దఫా నీళ్ల టాంకులతో మంటలను అర్పుతున్నారని మళ్లీ షరా మామూలే అని దిర్శించర్ల గ్రామస్తులు అంటున్నారు.నేరేడుచర్ల నుండి కొందరు చెత్తను తెచ్చి డంపింగ్ యార్డ్ లో వేయడం వల్ల చెత్త కుప్పలుగా పేరుకు పోతుందని గతంలో ఇలాంటి సమస్య ఎదురయ్యితే డంపింగ్ యార్డ్ రోడ్డు వైపు పెన్సింగ్ పెట్టారని, సమస్య పరిస్కారం అయ్యిందనుకుంటే మళ్ళీ అదే సమస్య అని, అధికారులు స్పందించాలని లేకపోతే ప్రక్కనే సబ్ స్టేషన్ కు ప్రమాదం పొంచి ఉందని భారీ ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొనాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### డంపింగ్ యార్డ్ కాలుష్యం సమస్యను పరిష్కరించాలి

**బీజేపీ కౌన్సిల్ మెంబర్ విజయ్ కుమార్**

డంపింగ్ యార్డ్ నుండి వచ్చే కాలుష్యంతో గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నారని, గతంలో పలుసార్లు డంప్ యార్డ్ మంటలతో వచ్చే కాలుష్యం, ఇటుక బట్టీల నుండి వచ్చే కాలుష్యం ను నియంత్రించాలని మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లామని నేటికీ సమస్యను పరిష్కరించలేదన్నారు. చెత్తను తరచూ తగల బెడుతున్న విషయం అధికారులకు తెలిసినా చోద్యం చూస్తున్నారని అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### సమస్యను పరిష్కరిస్తాము : గ్రామ కార్యదర్శి రమాదేవి

గతంలో డంపింగ్ యార్డ్ లో నెలకొన్న సమస్యను పరిష్కరించామని చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయించామని అన్నారు. ప్రస్తుతం నేరేడుచర్ల మున్సిపాలిటీ నుండి చిన్న చిన్న వాహనాలలో చెత్త తెచ్చి డంపింగ్ యార్డ్ లో పోస్తున్నారని రాత్రికి రాత్రి ఎవరు తెచ్చి పోస్తున్నారో, ఎవరు మంటలు పెడుతున్నారో మాకు తెలియదని, ఇందులో ఫంక్షన్ హాళ్ళ నుండి, చెరుకు బండ్ల నుండి, భవనాల వ్యర్ధాలు ఎక్కువ ఉంటున్నాయన్నారు. రోడ్డు పక్కనే పోస్తుండడంతో చెత్త పేరుకు పోతుందన్నారు. సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లానని అన్నారు. గ్రామంలోని చెత్తను సేకరించి రొడ్డుకు దూరంగా పోస్తున్నామని మా నుండి ఎటువంటి తప్పిదం లేదని గుర్తు తెలియని వ్యక్తులు చేసే తప్పిదం వల్లనే సమస్య ఎదురవుతుంది అని కార్యదర్శి అన్నారు.

### మాకు సంబంధం లేదు : మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

దిర్శించర్ల డంపింగ్ యార్డ్ లు పొసే చెత్తకు మాకు ఎటువంటి సంబంధం లేదని మున్సిపాలిటీలో పరిధిలో రెండు డంపింగ్ యార్డ్ లు ఉన్నాయని అన్నారు. మున్సిపల్ పరిధిలోని చెత్తను సంబందించిన యార్డ్ లోనే వెయ్యాలని సిబ్బందికి సూచించామని అన్నారు.ప్రయివేట్ వ్యక్తులు చేసే పనికి మాకు సంబంధం లేదని, పురపాలక సిబ్బంది చెత్తను డంపింగ్ చేసినట్లు ఒక్క ఆధారం ఉన్న విధుల నుండి తొలగిస్తాం అని మున్సిపల్ కమిషనర్ అన్నారు.

## ఉద్యాన పంటలు అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలు



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో 75,681 ఎకరాలలో ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ పంటలు సాగులో ఉన్నవని వీటిలో ప్రధానంగా ఆయిల్ పామ్ (8,000 ఎకరాలలో), మామిడి (13,011 ఎకరాలలో), మిర్చి (48,061 ఎకరాలలో), కూరగాయలు, అరటి, జామ, బొప్పాయి, నిమ్మ, పూలు మరియు మల్బరీ సాగులో ఉన్నవని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం నెల్లికుదురు మండలం బంజర గ్రామంలోని ఆయిల్ పామ్ రైతులకు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఆయిల్ పామ్, మామిడి, సపోటా, నిమ్మ, బొప్పాయి, అరటి, నెట్ హౌజులు, తదితర తోటలలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నవని, అలాగే బిందు సేద్య పరికరాలు కూడా అగ్ని ప్రమాదంలో కాలిపోతున్నాయని కావున అగ్ని ప్రమాదాల బారి నుండి ఉద్యాన పంటలను, బిందు సేద్య పరికరాలను రక్షించుకోవాలని వాటిని గల కారణాలను, నివారణ చర్యలను తెలిపారు. యాజమాన్య పద్ధతులు పాటించకుండా వదిలేసిన తోటలు అగ్ని ప్రమాద బారిన పడుతున్నవని, కలుపు, పిచ్చి పూల పొదలతో ఉండే పలు రకాల గడ్డి జాతి కలుపు మొక్కలు బాగా పెరిగి, అగ్ని ప్రమాదలకు కారణమవుతున్నాయని మరియు తోటల చుట్టూ మంటలు పెట్టుట, పంట వ్యర్థాలను కాల్చుట, మొదలైనవి వీటికి కారణాలుగా చెప్పవచ్చున్నారు. తోట చుట్టూ ఫైర్ లైన్ ఏర్పాటు చేసుకోవాలి. ఆరు అడుగుల దూరంతో చుట్టూ ఎలాంటి ఎండిన ఆకులు, ఇతర వాటిని లేకుండా తీసివేయాలని, పాదులలో తేమ ఉండేలా చూసుకోవాలని, మల్చింగ్ చేసి, బిందు సేద్యం ద్వారా నీరు పెట్టాలని, ఎప్పటికప్పుడు కలుపు ను నివారించాలని, చెట్లకు ఉన్న పిచ్చి తీగలు, పిచ్చి దొండ తీగలు, ఎండు మండలు, కొమ్మలు, ఎండు పుల్లలు ఒకటి రెండు వర్షాల తరువాత తొలగించాలని, అవసరం లేనికొమ్మలు, గొడుగు కొమ్మలను కూడా వర్షా కాలంలో తొలగించాలని, ప్రూనింగ్, కొమ్మ కత్తిరింపులు, పునరుద్దరణ చర్యలు తీసుకొని మొక్కను, చెట్టును ఒక క్రమ పద్ధతిలోపెంచి, కాయ కోతను కూడా సులువుగా చేసుకోవాలని అంతర పంటలు సాగు చేయాలని, ఎండు ఆకులు, ఇతర వ్యర్థాలను డీకంపోజర్ తో క్రుళ్లే విధంగా చేయాలని, పశు గ్రాసాలు పెంచాలని కూరగాయపంటలు సాగు చేయడం ద్వారా శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించడం ద్వారా వీటి నివారణ కు చర్యలు చేపట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో చివరి రోజు మహా కుంభాభిషేకం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం జరుగనున్న మహా కుంభాభిషేకం చివరి రోజు మహెూత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఉదయం 6 గంటల వరకు విధులకు హాజరై, తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 9వ తేదీ ఆదివారం ఉదయం 7.30 గంటల నుండి 10 గంటల వరకు ప్రాత:సూక్త మంత్ర పఠనం, ప్రాత:కాల పూజలు, రుద్రహవనము, జయాదులు, బలిప్రధానము, మహా పూర్ణాహుతి ఉంటుందని, 10.42 నిమిషాలకు మహా కుంభాభిషేకం, హారతి, మంత్ర పుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగములు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.
మహెూత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమర్థంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. భక్తులు గోదావరిలో కి స్నానాలకు వెళ్ళొద్దని, ఏర్పాటు చేసిన పంపుల వద్ద. మాత్రమే పుణ్య స్నానాలు ఆచరించాలని సూచించారు. గజ ఈతగాళ్ళు నిరంతర గస్తీ నుర్వహించాలని, భక్తులు గోదావరిలోకి స్నానాలకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు సూచనలు పాటించాలని ఏదైనా ఇబ్బంది ఎదుర్కొంటే వెంటనే సహాయ శిబిరాలను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## డిల్లీలో భాజపా గెలుపు.. బిజెపి శ్రేణుల సంబరాలు

### నేరేడుచర్లలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న నాయకులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ ఎన్నికల్లో భాజపా పార్టీ మెజార్టీ స్థానాలు సాధించడంతో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక మండల కేంద్రంలో టపాసులు కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్ అవినీతి ప్రభుత్వానికి ప్రజలు సరైన తీర్పును ఇచ్చారు అని అన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీనే అధికారంలో వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ళ రామమూర్తి, జూలూరి అశోక్, పాలకవీడు మండల అధ్యక్షులు రమావత్ నరీ నాయక్, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మెట్టు మధు, తాళ్లూరి రమేష్ నాయుడు, చిన్నపల్లి శ్రీను, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, కార్యదర్శి చింతకుంట్ల రాజేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కోయిల్ కొండలో ఆగని ఇసుక అక్రమ దందా

పట్టించుకోని పోలీసులు,
రెవిన్యూ, మైనింగ్ అధికారులు
కలెక్టరమ్మా కోయిల్ కొండ ఇసుక ఆపవమ్మా
సూరారం బ్రిడ్జి వద్ద భారీగా ఇసుక డంపింగ్
బెంజ్ టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణ
సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్





దేవరకద్ర ప్రతినిధి,ఫిబ్రవరి08(తీన్మార్ న్యూస్) : కోయిల్ కొండలో ఆగని ఇసుక అక్రమ దందా మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం సూరారం బిడ్జ్ వద్ద అక్రమంగా డంపు చేసిన దాదాపు 30 నుంచి 40 లక్షలాది రూపాయల ఇసుకను వెంటనే సిజ్ చేయాలని సామాజిక కార్యకర్త,నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నేనుసైతం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి కోయిల్ కొండ మండలం సూరారం బిడ్జి వద్ద అక్రమంగా ఇసుక దంపులు ఏర్పాటు చేశారని,వీటి విలువ దాదాపు 30 నుంచి 40 లక్షల రూపాయలు ఉ ంటుందని ఆయన తెలిపారు. ఈ ఇసుకను వెంటనే సిజ్ చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయిని ప్రవీణ్ కోరారు. గత వారం రోజులుగా కోయిల్ కొండ మండలంలో ఇసుక మాఫియా మళ్ళీ అక్రమ రవాణాకు తెరలేపిందన్నారు. కోయిల్ కొండ లోని దాదాపు నాలుగు అనధికారిక రీచుల నుంచి ప్రతిరోజు రాత్రి సమయంలో 25 నుంచి 30 బెంజ్ లతో ఇసుక మాఫియా దర్జాగా ఇసుకను అక్రమ రవాణ చేస్తుందన్నారు. అక్రమ ఇసుక రవాణాపై గతంలో తాము పలుమార్లు ఫిర్యాదు చేసిన స్థానిక పోలీసు, రెవిన్యూ అధికారులు స్పందిచడం లేదని ఆయన విమర్శించారు. అంతేకాకుండా కొందరు పోలీసు,రెవిన్యూ అధికారులు ఇసుక మాఫియాతో కుమ్ముక్కై ట్రాక్టర్,బెంజ్ లకు మూడు వేల నుంచి 10 వేల రూపాయలు లంచాలు తీసుకొని చూసి చూడనట్లు వ్యవరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సూరారం బిడ్జ్ వద్ద అక్రమంగా డంపు చేసిన ఇసుకను సిజ్ చేయించి,ఇసుక మాఫియాకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు.

## అంతర పంటల సాగు ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): రైతులు ఒకే పంట మీదే ఆధారపడకుండా అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ములకలపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మట్టితో తయారుచేసిన ఇటుకలు తో నిర్మించే ప్రహరీ గోడ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానికంగా మట్టితో తయారుచేసిన ఇటుకలను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాతూరులో ఈదర మురళి అనే రైతు సాగు చేస్తున్నటువంటి ఫామ్ పౌండ్ లో చేపల పెంపకాన్ని పరిశీలించి, ఇంకా ఫామ్ పాండ్ అభివృద్ధి పరచటానికి మరియు ఏ రకం చేపల పెంపకం ద్వారా ఎక్కువ ఆదాయం చేకూరుతుందో తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర్ పంటగ చేపల పెంపకం, మునగ, నాటు కోళ్లు మరియు తేనెటీగల పెంపకం వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఈ అంతర పంటల సాగుకు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంట వేసుకున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు సబ్సిడీలు అందుతాయని అదేవిధంగా పంట చేనులో ఫారం ఫాండ్లు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా తీయడం జరుగుతుందని ఈ ఫారం పాండ్లలో రైతులు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో రేవతి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలి

### వైద్యాధికారిణి పున్న నాగిని



పాలకీడు, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 10 న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినంలో బాగంగా 1వ సంవత్సరం నుండి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని వైద్య అధికారిని డా. పున్న నాగిని అన్నారు. శనివారం పాలకీడు మండలం ముసిఒడ్డు సింగారం గ్రామం అగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఆమె మాట్లాడుతూ ఒక సంవత్సరం పిల్లలకు పైబడిన పిల్లలకు ఒక మాత్ర అనగా 400 మిల్లీగ్రాములు మాత్ర వేయాలని, పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, పిల్లల టీకాల కార్యక్రమాలను పర్యవేక్షించి తగు జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. పిల్లలకు చేతులు కడుక్కునే పద్ధతులను నేర్పాలని పిల్లలు కచ్చితంగా చేతులు కడుక్కుని నీటిని తాగాలని చేతులు కడుక్కున్న తర్వాత ఆహార భుజించాలని, వండే కూరగాయలను శుభ్రంగా కడగాలని, చేతులు శుభ్రంగా కడిగి వండించాలని, ఆహార పాత్రలపై మూతలు ఉంచాలని, పిల్లలకు మరుగుదొడ్లు అలవాటు చేయాలని, పై విషయాలన్నిటిని వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎచ్ఓ సల్వాది శ్రీనివాస్, ఏఎన్ ఎమ్ నాగమని, అంగన్ వాడి టీచర్ సుజాత, ఆశ నసీదా,ఆయా లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## కేయూలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి

### ఘర్షణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



హనుమకొండ కేయు, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): కవిద్యతో విరజిల్లే కాకతీయ యూనివర్సిటీలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలనీ, విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలను మెదిలేలా అవగాహన కల్పించాలని, ఘర్షణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కేయూ రీసెర్చ్ స్కాలర్ విద్యార్థి సంఘ నాయకుడు బోస్క నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి యూనివర్సిటీ వీసీ ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు.
యూనివర్సిటీ ప్రతిష్టకు ఇబ్బంది కలిగించే విధంగా సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ పై విచారణ జరిపించాలని, ఘర్షణకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేయూలో ఇలాంటి వాటికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని, యూనివర్సిటీలో విద్యార్థుల మధ్య అంతరాల పెంచే విధంగా ఉ ండకూడదని, అలాంటి వాటికి వ్యతిరేకంగా విద్యార్థులను చైతన్యవంతం పరచాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ నుంచి నాన్ బోర్డర్ విద్యార్థులను ఖాళీ చేయించాలని, బయటి విద్యార్థులకు అనుమతి ఇవ్వకూడదని, విద్యార్థినిల హాస్టల్ వద్ద టైం పాటించే విధంగా చర్యలు చేపట్టాలని, కొంతమంది నాన్ బోర్డర్స్ హాస్టల్లో తిష్ట వేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తెలియజేశారు. యూనివర్సిటీలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెకొల్పి ఘర్షణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ప్రవర్ధన్, కే.ధర్మతేజ, గణేష్, రోనాల్డ్ దేవ్, వినోద్ లు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు తగిన ప్రాధాన్యతనివ్వాలి



### డిఆర్వో వై. వి.గణేష్

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): వయో వృద్ధులకు తగిన ప్రాధాన్యతను తప్పనిసరిగా ఇవ్వాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి వయోవృద్ధుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించడం, వారి సంక్షేమం కోసం జిల్లా అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వయోవృద్ధులను ప్రాధాన్యత, ప్రత్యేక సేవలను అందించాలన్నారు. ప్రతి గురువారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఓపీ సేవలను అందించాలన్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేట పుడు వయోవృద్ధులకు కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకులలో కూడా వయోవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ , ప్రాధాన్యతతో కూడిన సేవలను అందించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం -2007 పై ప్రత్యేక అవగాహన సదస్సులను జిల్లా మండల స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయోవృద్ధుల కోసం ఉచిత న్యాయ సేవలను సంస్థ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, జిల్లా ఆసుపత్రుల నిర్వహణ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహన్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తార్ అహ్మద్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవి కృష్ణ, వయోవృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ అనితారెడ్డి, తీరాల యుగేందర్ దామెర నరసయ్య కొండ బత్తుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూజీసి నూతన నిబంధనలను ఉపసంహరించుకోవాలి

### పిడిఎస్యూ కేయు కార్యవర్గం డిమాండ్



హనుమకొండ కేయు, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద యుజిసి విధానాలను వ్యతిరేకిస్తూ పిడిఎస్యు కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనివర్సిటీ నాయకులు మర్రి మహేష్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్ళిపోతున్నాయని, యూజిసి నూతన విధానాలు ప్రకారం యూనివర్సిటీల వైస్ ఛాన్సర్ నీ గవర్నర్ చే నియమించబడతారు గవర్నర్లు కేంద్ర రాజకీయాలకు అనుగుణంగా పనిచేస్తారు. అలాంటప్పుడు వి.సీలను నియమకాన్ని వారికి ఎలా అప్పగిస్తారు అని, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యూనివర్సిటీ వ్యవహారంలో తలదూరుస్తుంది. అని విద్యార్థి లోకం మేలుకొని యుజిసి నూతన విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. మరో నాయకులు ఉడత గణేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర యూనివర్సిటీలను స్వయం ప్రతిపత్తిని కుదించే ప్రయత్నాలు చేస్తుందని, బీజేపీ ప్రభుత్వం తన భావజాలాన్ని వేగంగా విద్యార్థిలో కి తీసుకెళ్లేందుకు యూనివర్సిటీలను ఆయుధంగా మల్చుకుందని,ఈ విషయాన్ని భారత యువతరం గమనించి దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థులు పవన్, సందీప్, సతీష్, అశోక్, మహేష్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా అమ్మవారి శిఖర కలశ ఊరేగింపు





దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో కొలువై ఉన్న శక్తి స్వరూపిణిగా కొలిచే వారికే కొంగు బంగారం గా వెలిసిన శ్రీశ్రీశ్రీ భవాని శంకర అమ్మవారి వేడుకల్లో తొలిఘట్టమైన శిఖర కలశాల శోభా యాత్ర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. అమ్మవారి కలశ శనివారం పట్టణంలో రాఘవేంద్ర స్వామి వారి ఆలయం నుండి పురవీధుల ఊరేగింపుగా ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కలశ ఊరేగింపు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రధాన రహదారి ద్వారా అమ్మవారి ఆలయానికి అత్యంత వైభవంగా చేరుకుంది. ఎనిమిదో తేదీ నుంచి 10వ తేదీ వరకు నూతన ధ్వజస్తంభ ఏర్పాటు కొరకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు ఉత్సాహేలు నిర్వహిస్తున్నారు. ఈ శుభ యాత్రలో దాదాపు 1000 మంది వరకు భక్తులు పాల్గొన్నారు.భక్తులు ప్రజలు మహిళలు జై భవాని జై జై భవాని నామస్మరణతో వీధిలకుండా పరిసరాలు మార్మోగి,భక్తులు ప్రజలు కలిసికట్టుగా కాలి నడకన కలశ ఊరేగింపు ఎదట భజన బృందాలు,ఆటపాటలతో కోలాటాలతో బొడ్డెమ్మలతో మహిళలతో అత్యంత కొలహాలంగా కిక్కిరించి,సంప్రదాయ వాయిద్యాల నడుమ శోభయాత్ర ఆలయానికి చేరుకున్నది.కలశలు ఆలయానికి చేరుకోగానే అర్చకులు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. భక్తులకు ప్రజలకు వివిధ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు.

## క్రీడలు మంచి ఆరోగ్యాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయి: చింత అన్వేష్

### క్రీడలను రాణించిన వ్యక్తుల్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి: సిఐ రామకృష్ణ



వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా ఓ సిటీ మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మరియు వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ హాజరై యువజన క్రీడ ఉత్సవాల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది వాలీబాల్ పురుషుల విభాగంలో గీసుకొండ మొదటి బహుమతి ప్రధానం చేశారు రెండో బహుమతి రేపటి మండలనికి రావడం జరిగింది. అదేవిధంగా కబడ్డీ మహిళా విభాగంలో భాగంగా నర్సంపేట మొదటి బహుమతి రాగా రెండో బహుమతి గీసుకొండ రావడం జరిగింది రన్నింగ్ మరియు షటిల్ సింగిల్ నర్సంపేట రావడం జరిగింది అనంతరం యువతను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని మానసిక ఉల్లాసానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడతాయని యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడల్లో రాణించిన వ్యక్తులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, పి ఈ టి లు జలగం రఘువీర్, శ్రీనివాస్, భాష సమ్మయ్య సుభద్రా సురేష్, భిక్షపతి రాజు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 10న ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య


హనుమకొండ జిల్లా, జనవరి 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ టీచర్ కన్సిట్యూన్సీ ఎన్నికలు దృష్ట్యా మరియు అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో భాగంగా సోమవారం (ఈ నెల 10న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కళ్ల మీద కంప్యూటర్ ఒత్తిడా?



ఇప్పుడు కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు జీవితంలో భాగంగా మారాయి. కొందరి ఉద్యోగాలు వీటి మీదే ఆధారపడి ఉంటున్నాయి. తరచూ అంతర్జాలంతో గడిపేవారూ గంటల తరబడి పీసీల ముందు కూర్చుంటున్నారు. ఇలా ఎక్కువసేపు డిజిటల్ పరికరాల తెరను చూస్తే కళ్లు ఒత్తిడికి గురై, అలసిపోవచ్చు. కొన్నిసార్లు చూపూ దెబ్బతినొచ్చు. కాబట్టి పీసీతో పనిచేయటం తప్పనిసరైనవారు కొన్ని జాగ్రత్తలు పాటించటం మంచిది.

- మరీ ప్రకాశవంతమైన లైట్ల వెలుగులో పనిచేస్తే కష్టపడి చూడాల్సి ఉంటుంది. దీంతో కళ్లు త్వరగా, బాగా అలసిపోతాయి. కాబట్టి తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలి.
- తల మీద నేరుగా కాంతి పడినా, కిటికీ నుంచి ప్రకాశ వంతమైన ఎండ పడినా తెరను చూసేటప్పుడు కళ్లకు ఇబ్బంది కలుగుతుంది. అందువల్ల వీటిని నివారించుకోవాలి. వీలైతే గచ్చుకు లైట్లు (ఫ్లోర్ ల్యాంప్స్) అమర్చుకోవాలి.
- ఒకవేళ కిటికీ తెరవటం తప్పనిసరైతే పక్క వైపు నుంచి కాంతి పడేలా చూసుకోవాలి. కిటికీకి ఎదురుగా గానీ కిటికీకి వీపు చేసి గానీ కూర్చోవద్దు. కర్టెన్లు వేస్తే బయటి వెలుగు తగ్గించుకోవచ్చు.
- డిస్‌ప్లే మీద యాంటీగ్లేర్ స్క్రీన్ బిగిస్తే కళ్లకు హాయిగా ఉంటుంది.



ఒకవేళ కళ్లద్దాలు ధరిస్తే యాంటీ రిఫ్లెక్టింగ్ పూత ఉన్నవి ఎంచుకోవాలి. ఇది తెర నుంచి ప్రతిఫలించే కాంతి కళ్లకు అంతగా చేరకుండా అడ్డుకుంటుంది.

- ప్రింట్ తీసుకున్న పేజీని, కంప్యూటర్ తెరను మార్చి మార్చి చూడాల్సి వస్తే తెర పక్కన స్టాండ్‌కు పేజీని అమర్చుకోవాలి. స్టాండు మీద తగినంత వెలుతురు పడేలా చూసుకోవాలి. డెస్క్ ల్యాంప్‌ను వాడుతున్నట్టయితే దీన్నుంచి వచ్చే కాంతి కళ్ల మీద గానీ కంప్యూటర్ తెర మీద గానీ పడకుండా చూసుకోవాలి.
- అదేపనిగా తెరలను చూడటం తగదు. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి పక్కకు తిరిగి 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువులను కనీసం 20 సెకండ్ల పాటు చూడాలి. దీంతో కంట్లోని కండరాలు వదులవుతాయి. అలసట తగ్గుతుంది.
- చేసే పని నుంచి తరచూ విరామం తీసుకోవాలి. ప్రతి గంటకూ కనీసం 10 నిమిషాల సేపు విశ్రాంతి తీసుకుంటే మంచిది. కంప్యూటర్ మీద పనిచేయటం వల్ల తలెత్తే మెడ, వీపు, భుజాల నొప్పి తగ్గటానికిది తోడ్పడుతుంది. కళ్ల మీద ఒత్తిడినీ తగ్గిస్తుంది.
- డిస్‌ప్లే సెటింగ్స్ సవరణా ఉపయోగపడుతుంది. చుట్టుపక్కల పరిస్థితులకు అనుగుణంగా డిస్‌ప్లే బ్రైట్‌నెస్ మార్చుకోవాలి. వెబ్ పేజీలో తెల్ల భాగాన్ని చూసినప్పుడు కాంతి వస్తున్నట్టు అనిపిస్తే చాలా బ్రైట్‌గా ఉందని.. మసకగా, బూడిద రంగులో కనిపిస్తే డార్క్‌గా ఉందని అర్థం. టెక్స్ట్‌సైజు, కాంట్రాస్ట్‌నూ సౌకర్యవంతంగా ఉండేలా అడ్జస్ట్ చేసుకోవాలి.
- దూరం వస్తువులను 10-15 సెకండ్ల పాటు చూసి, వెంటనే దగ్గర వస్తువుల మీద 10-15 సెకండ్ల సేపు దృష్టిని నిలపాలి. ఇలా పది సార్లు చేయాలి. దీంతో తదేకంగా తెరలను చూసినప్పుడు బిగుసుకున్న కండరాలు వదులవుతాయి.
- తరచూ కంటి రెప్పలను ఆడించాలి. కళ్లు పొడి బారకుండా, చికాకు పడకుండా చూసుకోవటానికిది ముఖ్యం. ఒకవేళ కళ్లు తడారితే డాక్టర్‌ను సంప్రదించాలి. కృత్రిమ కన్నీటి చుక్కలతో ఉపశమనం కలుగుతుంది. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి నిద్రపోతున్నప్పుడు కళ్లు మూత పడినట్టుగా నెమ్మదిగా 10 సార్లు రెప్పలను మూయాలి.
- పీసీ తెరకూ కళ్లకూ మధ్య 20 నుంచి 24 అంగుళాల దూరం ఉండాలి. తెర మధ్య భాగం కళ్లకు సుమారు 10 నుంచి 15 డిగ్రీల దిగువన ఉండాలి. దీంతో తల, మెడ మరీ కిందికి లేదా పైకి లేకుండా చూసుకోవచ్చు. కళ్ల మీద అతిగా భారం పడకుండా కాపాడు కోవచ్చు.

# మెదడుకూ వ్యాయామ చురుకు

వ్యాయామం ఆరోగ్యానికి మంచిదనే విషయం అందరికీ తెలిసిందే. ఇది శరీరాన్నే కాదు.. మెదడునూ బలోపేతం చేస్తుంది. అందుకే వారానికి కనీసం 150 నిమిషాల సేపైనా ఒకమాదిరి తీవ్ర ఏరోబిక్ వ్యాయామాలు చేయాలన్నది నిపుణుల సిఫారసు. వేగంగా నడవటం, సైకిల్ తొక్కటం, టెన్నిస్ వంటి ఆటలాడటం, ఈత కొట్టటం వంటివన్నీ వీటి కిందికే వస్తాయి. బరువులు ఎత్తటం, పుషప్స్, బింగీలు తీయటం లాంటి బలంతో కూడిన వ్యాయామాలు వారానికి కనీసం రెండు రోజులైనా చేయాలి.



### ఒక్కోరకంతో ఒక్కో ప్రయోజనం

ఏరోబిక్ వ్యాయామాలు కొవ్వును కరిగించటం ద్వారా బరువు అదుపులో ఉండటానికి తోడ్పడతాయి. గుండె ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. బలంతో కూడిన వ్యాయామాలు కండర మోతాదు, ఎముకల పటుత్వాన్ని పెంచుతాయి. శరీరాన్ని సాగదీసే వ్యాయామాలైతే అటూఇటూ తేలికగా కదలటానికి, గాయాల పాలు కాకుండా చూసుకోవటానికి దోహదం చేస్తాయి. బ్యాలెన్స్ వ్యాయామాలు కింద పడకుండా కాపాడతాయి. ఇవి మెదడునూ చురుకుగా ఉంచుతాయి.

### ఏం జరుగుతుంది?

వ్యాయామం చేస్తున్నప్పుడు రక్తంలోకి రకరకాల అణువులు (మాలిక్యూల్స్) విడుదలవుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవి వివిధ అవయవాలు, కణజాలాల్లోకి చేరుకొని అక్కడ మార్పులను ప్రేరేపిస్తాయి. ఈ మార్పులు వ్యాయామం మూలంగా పడే ఒత్తిడిని తట్టుకోవటానికి కణాలకు తోడ్పతాయి. వ్యాయామం చేయటమంటే ఒకరకంగా అనూహ్య పరిస్థితులను తట్టుకోవటానికి సిద్ధంగా ఉండమని శరీరానికి చెబుతున్నట్టే. ఈ క్రమంలో వృద్ధాప్య ప్రభావాలను తట్టుకోవటాన్నీ కణాలు అలవరచుకుంటాయి.

### అధ్యయనాల దన్ను

వయసు మీద పడుతున్నకొద్దీ విషయ గ్రహణ సామర్థ్యాలు తగ్గుముఖం పడుతూ వస్తుంటాయి. నేర్చుకోవటం, గుర్తుంచుకోవటం కష్టమవుతుంది. దీనికి కారణం వయసుతో పాటు మెదడులో కణస్థాయిలో మార్పులు సంభవిస్తుండటమే. మెదడు చుట్టూ ఉండే రక్షణ వలయమూ మారుతుంది. దీంతో మెదడులోకి హాని కారకాలు చేరుకునే ప్రమాదముంది. వ్యాయామంతో ఇలాంటి మార్పులు పాక్షికంగా తగ్గుతున్నట్టు ఎలుకల మీద నిర్వహించిన అధ్యయనాల్లో తేలింది. వృద్ధాప్యంతో ముడిపడిన విషయ గ్రహణ క్షీణత కూడా కొంతవరకూ తగ్గుతున్నట్టు బయటపడింది.

### మనుషుల్లోనూ అవే లాభాలు

ఈ ప్రయోజనాలు కేవలం ఎలుకలకే పరిమితం కావటం లేదు. మనుషుల్లోనూ ఏరోబిక్ వ్యాయామాలకూ మంచి జ్ఞాపకశక్తికీ సంబంధం ఉంటున్నట్టు బయటపడింది. వ్యాయామం చేస్తున్నప్పుడు విడుదలైన కొన్నిరకాల అణువులు ఎలుకల్లో విషయ గ్రహణ సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. వీటిల్లో ఒకటి జీపీఎల్‌డీ1. వ్యాయామం మూలంగా వృద్ధ ఎలుకల్లో కొత్త మెదడు కణాలు ఏర్పడటం, నేర్చుకోవటం, జ్ఞాపకశక్తి పెరగటానికి ఇది కొంతవరకూ దోహదం చేస్తున్నట్టు గుర్తించారు. చురుకుగా ఉండే వృద్ధుల రక్తంలోనూ జీపీఎల్‌డీ1 మోతాదులు మరింత అధికంగా ఉంటున్నట్టూ తేలింది. ఇది మనుషుల్లోనూ అలాంటి ప్రభావమే చూపిస్తున్నట్టు దీంతో రుజువవుతోంది. అంతగా వ్యాయామం చేయనివారిలోనూ ఆరోగ్యం మెరుగుపడటానికి ఏదో ఒకనాడు జీపీఎల్‌డీ1ని మందుగా వాడుకునే అవకాశముందనీ భావిస్తున్నారు.

### కొంచెం కొంచెంగానైనా..

- నిర్ణీత సమయం మేరకు వ్యాయామం చేయలేకపోతున్నామని చింతించాల్సిన అవసరమేమీ లేదు. చిన్నగా ఆరంభించినా మేలే. ఇదే మున్ముందు ఎక్కువసేపు చేయటానికి పురికొల్పుతుంది. అంతకు ముందు కన్నా కొద్దిదూరం ఎక్కువ నడిచినా మంచిదే.
- ఇరుగుపొరుగు, కుటుంబ సభ్యులు, స్నేహితులో కలిసి వ్యాయామం చేయటం.
- వ్యాయామ బృందాలు, తరగతుల్లో చేరటం
- ఫిట్‌నెస్ ట్రాకర్ లేదా నోట్ చేసుకోవటం ద్వారా లక్ష్యాలను ఎంతవరకు చేరుకుంటున్నామో గుర్తించటం
- డ్యాన్స్, సంగీతం వినటం వంటి వాటితో వ్యాయామాన్ని వినోదంగా మార్చుకోవటం
- వంటి వాటితో మరింత ఎక్కువసేపు వ్యాయామం చేసేలా చూసుకోవచ్చు.

# డీప్‌సీక్ VS చాట్‌జీపీటీ

ఏఐ చాట్‌బాట్స్ ప్రపంచంలో డీప్‌సీక్ ఆర్1 సంచలనం సృష్టించింది. వస్తూనే అమెరికాలో యాప్‌స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న యాప్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఆదరణ పొందుతోంది. చవకగా తయారవటం మాట అటుంచితే ఇతర ఏఐ చాట్‌బాట్లకూ దీనికీ గల తేడా ఏంటి? బహుళ ప్రాచుర్యం పొందిన ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీతో ఓసారి పోల్చి చూద్దాం.




### సర్వీసు అందుబాటు

డీప్‌సీక్, చాట్‌జీపీటీ రెండూ అన్ని ఐఫోన్లు, ఆండ్రాయిడ్ ఫోన్లకు అందుబాటులో ఉన్నాయి. అయితే పాతది కావటం వల్ల చాట్‌జీపీటీ కొన్ని అదనపు సౌకర్యాలు కలిగుంది. కొత్త ఐఫోన్ యూజర్లు చాట్‌జీపీటీని సిరితో సమ్మేళనం చేసుకొని ప్రయోజనం పొందొచ్చు. అలాగే విండోస్, మ్యాక్‌ఓఎస్‌కు ప్రత్యేకమైన యాప్‌లూ వచ్చాయి. అందువల్ల చాలా ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లలో చాట్‌జీపీటీని వాడుకోవచ్చు. డీప్‌సీక్‌ను పీసీలో వాడుకోవాలంటే దీని సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇందుకు సిస్టమ్ ప్రత్యేకమైన స్పెసిఫికేషన్లు కలిగుండాలి. ఇన్‌స్టాల్ వద్దను కుంటే https://chat.deepseek.com/sign_in- వెబ్‌సైట్‌లోకి వెళ్లి సైనప్ అవ్వాలి. గూగుల్ ఖాతాతోనూ లాగిన్ కావొచ్చు.

### ఉచితం, చందా

ఉచిత, చందా వర్షన్ల పరంగానూ డీప్‌సీక్, చాట్‌జీపీటీ ఒకటే. ఉచిత వర్షన్‌లో రెండింటిలోనూ ప్రశ్నలు అడగొచ్చు, తెలియని విషయాలను తెలుసుకోవచ్చు, పజిల్స్ లేదా సమస్యలు పరిష్కరించు కోవచ్చు. ఇంకా ఎన్నో పనులు చేసుకోవచ్చు. అయితే చాట్‌జీపీటీ రోజువారీ వాడకంలో పరిమితి ఉంది. డీప్‌సీక్‌నైతే అపరిమితంగా వాడుకోవచ్చు. ప్రీమియం వర్షన్ తీసుకుంటే అధునాతన పనులు చేసుకోవచ్చు దీని ఏపీఐలతో సొంత టూల్స్ కూడా సృష్టించుకోవచ్చు. చాట్‌జీపీటీతో పోలిస్తే దీని ప్రీమియమూ తక్కువే.

### బలాలు, బలహీనతలు

అందుబాటు, ధర మాత్రమే కాదు.. ఇతర ఆఫర్లు కూడా ముఖ్యమే. డీప్‌సీక్‌లో లేని చాలా ఫీచర్లను చాట్‌జీపీటీ అందిస్తుంది. కొత్త ఐఫోన్ల మీద ఏఓఎస్‌తో సమ్మిళితం కావటంతో పాటు వాయిస్ మోడ్‌నూ కలిగుంది. అందువల్ల చాట్‌జీపీటీతో మాట్లాడుకోవచ్చు. డీప్‌సీక్ కూడా ఎక్స్‌టెన్షన్ రూపంలో ఇలాంటి యూజర్ ఇంటర్ఫేస్‌నే కలిగుంది. కొత్త యూజర్లు తేలికగానే వాడుకోవచ్చు. పైథాన్, జావా కోడ్స్‌ను సృష్టించటం.. సంక్లిష్ట ఈక్వేషన్స్‌ను పరిష్కరించటం వంటి వాటిల్లో డీప్‌సీక్‌దే పైచేయి. అదే హాస్యం, టెక్స్ట్ వివరణ, మార్కెటింగ్ సంబంధ అంశాల్లో చాట్‌జీపీటీ మెరుగైన ఫలితాలు అందిస్తోంది. డీప్‌సీక్ చైనా వేదిక కావటం వల్ల ఆ దేశ ప్రభుత్వ సెన్సార్ నిబంధనలను పాటించటం పెద్ద లోపం. చైనా ప్రభుత్వం గురించి శోధిస్తే జవాబులు లభించవు. ఉదాహరణకు- తియానన్మెన్ స్క్వేయర్ ఘటన గురించి అడిగితే అది మూగబోవటం గమనార్హం. తాజా వేడుకలు, ఘటనల ప్రశ్నలకు, ప్రాంప్ట్‌లకు స్పందించటంలోనూ ఇబ్బంది పడుతుంది. దిల్లీకి చెందిన ఒక విద్యార్థి అరుణాచల్ ప్రదేశ్ గురించి ప్రశ్నిస్తే అది తన పరిధిలో లేని విషయమనీ జవాబు చెప్పటం గమనార్హం. చాట్‌జీపీటీ విషయానికి వస్తే కొత్త ఏఐ లాంగ్వేజ్ మోడళ్లను ఉచితంగా వాడుకోవటం కుదరదు. రోజువారీ పరిమితి త్వరగా దాటి పోతుంది.

# మార్కెట్ శక్తుల చేతిలోనే రూపాయి విలువ

## ఆర్‌బీఐ గవర్నర్

**దిల్లీ:** దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. "రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం" అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు-రూపాయి విలువను పరిగణనలోకి తీసుకు న్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ



వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

# అనవసర ఖర్చులు వద్దు..!

ఇటీవలి కేంద్ర బడ్జెట్ సామాన్యులకు పెద్దగా న్యాయం చేయలేక పోయినప్పటికీ.. మధ్య తరగతికి ముఖ్యంగా ఉద్యోగులకు మాత్రం పెద్ద మేలే చేసింది. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) నుంచి రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్న వారు చిల్లి గవ్వ కూడా ఆదాయ పన్ను (ఐటీ) భారం లేకుండా బయటపడొచ్చు.



### మిగులు ఎంతంటే..

బడ్జెట్ ప్రతిపాదనలతో రూ.12 లక్షల వరకు వార్షికాదాయం ఉన్న వారికి రూ.83,200, రూ.15 లక్షల వార్షికాదాయం ఉన్నవారికి రూ.32,500 చొప్పున పన్ను భారం తగ్గుతుంది. అదే రూ.24 లక్షల వార్షికాదాయం ఉంటే రూ.1.14 లక్షలు, రూ.కోటి ఆదాయం ఉంటే రూ.1,25,840 చొప్పున, రూ.5 కోట్ల వరకు ఉంటే రూ.1.43 లక్షల వరకు పన్ను భారం తగ్గుతుంది. పన్ను పోటు తగ్గింది కదా అని.. మిగిలిన నాలుగు డబ్బుల్ని విచ్చలవిడిగా ఖర్చు చేయడం మంచిది కాదు. ఈ కొద్ది మొత్తాన్ని కూడా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు వీలుగా మంచి పెట్టుబడి సాధనాల్లో మదుపు చేయడం ఆయా వ్యక్తుల ఆర్థిక భద్రతకు మంచిది.

### జర జాగ్రత్త

పైన పేర్కొన్న పన్ను ప్రయోజనాలన్నీ 2020-21లో ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానంలోకి మళ్లిన వారికి మాత్రమే. ఈ కొత్త విధానం ఎంచుకునే వారికి పన్ను ఎగవేత నిరోధక పథకాలు గానీ, పెట్టుబడుల మినహాయింపులుగానీ లభించవు. మధ్య తరగతి ప్రజల్లో చాలామంది ముఖ్యంగా ఉద్యోగులు ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్ (ఈఎల్ఎసఎస్), పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎసవై) వంటి దీర్ఘకాలిక పొదుపు పథకాల్లో మదుపు చేస్తుంటారు. పాత పన్ను విధానంలో కొనసాగే వారికి మాత్రమే ఈ పెట్టుబడులపై ఆదాయ మినహాయింపు లభిస్తుంది. ఈ పథకాలు దీర్ఘకాలిక కుటుంబ ఆర్థిక లక్ష్యాల సాధనతో పాటు ఆయా వ్యక్తులకు క్రమశిక్షణతో కూడిన పొదుపు విధానాలకు అలవాటు పడేలా చేస్తాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, స్వల్పకాలిక పన్ను లాభాలను పక్కన పెట్టి మధ్య తరగతి ప్రజలు ముఖ్యంగా ఈ పథకాల్లో ఇప్పటికే మదుపు చేస్తున్న వ్యక్తులు పాత పన్ను చెల్లింపు విధానంలో కొనసాగడమే మంచిది.

### దీర్ఘకాలమే బెటర్

అలా అని కొత్త పన్ను చెల్లింపు విధానాన్ని పూర్తిగా పక్కన పెట్టాల్సిన పని లేదు. కొద్దిగా రిస్క్ ఉన్నా మార్కెట్ ఆధారిత రాబడులు కావాలనుకునే మదుపరులు తమ పన్ను పొదుపు మొత్తాలను క్రమానుగత పెట్టుబడుల (సిప్) పద్ధతిలో ఈఎల్ఎసఎస్ లేదా మంచి ట్రాక్ రికార్డు ఉన్న ఇతర ఈక్విటీ పథకాల్లో మదుపు చేయడం మంచిది. అయితే ఈఎల్ఎసఎస్ పథకాల్లో పెట్టుబడులకు మూడేళ్ల లాక్-ఇన్-పీరియడ్ ఉంటుదనే విషయం మర్చిపోవద్దు.

### పీపీఎఫ్- ఎస్ఎసవై పథకాలు

ఏ మాత్రం రిస్క్ తీసుకోలేని దీర్ఘకాలిక మదుపరులు తమ పన్ను ఆదా పెట్టుబడుల కోసం పీపీఎఫ్ లేదా సుక న్య సమృద్ధి యోజన (ఎస్ఎస్వై) పథకాలను ఎంచుకోవడం మంచిది. ఈ రెండు పథకాల్లో చెల్లింపులకు ప్రభుత్వ హామీ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ పథకాలపై లభించే వడ్డీ రేటు బ్యాంకు ఫిక్స్డ్ డిపాజిట్లకు మించి ఉంటుంది. కొత్త పన్ను విధానంలోనూ పీపీఎఫపై లభించే వడ్డీ ఆదాయానికి పన్ను మినహాయింపు లభిస్తుంది. ఆడపిల్లల తల్లిదండ్రులకైతే ఎస్ఎసవై అనువైన దీర్ఘకాలిక పెట్టుబడి.

### ఆరోగ్య బీమాను మరవద్దు

ఈ రోజుల్లో ఆరోగ్య బీమా లేకపోతే మధ్య తరగతి ప్రజల ఆర్థిక భద్రతకూ ధీమా లేదు. మందులు, ఆస్పత్రుల ఖర్చులు పెరిగిపోతున్నాయి. ఏ చిన్న సమస్య వచ్చి హాస్పిటల్‌కు వెళ్లినా జేబులు ఖాళీ అవుతున్నాయి. రోగాల్లాగే ఈ ఖర్చులూ ఏటికేటికి పెరిగి పోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరికి ఆ మాటకొస్తే ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా తప్పనిసరి. లేకపోతే ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఇల్లూ, ఒళ్లూ గుల్లయ్యే ప్రమాదం ఉంది. కాకపోతే క్లెయిమ్స్ సెటిల్‌మెంట్ ఎక్కువగా ఉన్న కంపెనీ ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవడమే మంచిది. కాబట్టి మిగిలే పన్ను ఆదాలో కొంత మొత్తాన్ని ఆరోగ్య బీమా కవరేజీ పెంచుకునేందుకు ఉపయోగించడం తెలివైన పని.

### రిటైర్మెంట్ ప్రణాళికలు

నాలుగు రాళ్లు సంపాదించేటప్పుడే రిటైర్మెంట్ ఖర్చులు ప్లాన్ చేసుకోవాలి. లేకపోతే ఆ జీవితమూ నరకంగా మారుతుంది. ఎన్‌పీఎస్ లేదా పెన్షన్ పథకాలు ఇందుకు అత్యంత అనువైనవి. ఇవేవీ వద్దు, మాకు మార్కెట్‌పై మంచి అవగాహన ఉందనకుంటే, ఈ బడ్జెత్‌తో మిగిలే పన్ను మొత్తాన్ని ఏవైనా బ్లూచిప్ కంపెనీల షేర్లలో మదుపు చేయండి. అయితే ఈ పెట్టుబడిలో రిస్క్ ఎక్కువ. మార్కెట్ కలిసి వస్తేనే ఈ పెట్టుబడుల్లో అధిక రాబడులు వస్తాయని మర్చిపోవద్దు. చేతిలో దండిగా నిధులు ఉన్న పన్ను చెల్లింపుదారులు మాత్రమే ఈ రిస్క్ తీసుకోవాలి. సిప్ పద్దతిలో మదుపు చేస్తే రిస్క్ కూడా తగ్గుతుంది.

### ఎమర్జెన్సీ ఫండ్

ఎప్పుడు ఏ ఖర్చులు వస్తాయో తెలియదు. కొన్ని ఖర్చులు చెప్పి రావు. ఉన్న పళంగా ముంచుకొస్తాయి. లేదా కొన్ని సార్లు ఉద్యోగాలు పోయి రోడ్డున పడొచ్చు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి వ్యక్తి లేదా కుటుంబం కొంత ఎమర్జెన్సీ ఫండ్‌ను ఉంచుకోవడం మంచిది. ప్రైవేటు ఉద్యోగులైతే కనీసం ఆరు నెలల జీతానికి సరిపడా మొత్తాన్ని ఎమర్జెన్సీ ఫండ్‌గా ఉంచుకోవాలి. బడ్జెట్ పన్ను కోతలతో మిగిలే మొత్తాన్ని ఇందుకు మళ్లించడం మంచిదని నిపుణుల సూచన.

### జీవిత బీమా కూడా ముఖ్యమే

ఎవరి జీవితాలూ శాశ్వతం కావు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అసలే తెలియదు. జరగరానిదేదైనా జరిగితే కుటుంబం ఆర్థిక భద్రత లేక రోడ్డున పడాల్సిందే. జీవిత బీమా ద్వారా ఈ పరిస్థితి నుంచి కొంత వరకు ఉపశమనం లభిస్తుంది. టర్మ్ పాలసీలను ఎంచుకుంటే తక్కువ ప్రీమియంతోనే ఎక్కువ కవరేజీ లభిస్తుంది. పాత పన్ను విదానంలో ఈ ప్రీమియం చెల్లింపులకు పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. కాబట్టి ప్రతి ఒక్కరు బడ్జెట్‌తో మిగిలే తమ పన్ను ఆదాలో కొంత భాగాన్ని తనకు, తన కుటుంబానికి ఆర్థిక భద్రత చేకూర్చే జీవిత లేదా టర్మ్ పాలసీలవైపు మళ్లించడం మర్చిపోవద్దు. ఈ పెట్టుబడి మనం లేకపోయినా మన కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పిస్తుంది.




# గృహ రుణాలపై తగ్గనున్న భారం



ఐదేళ్ల తర్వాత ఆర్‌బీఐ గృహ రుణాలు తీసుకునే వారికి శుభవార్త చెప్పింది. శుక్రవారం జరిగిన భేటీలో రెపో రేటును 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు కూడా గృహ, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించనున్నాయి. రెపో రేటు తగ్గింపు ప్రభావం గృహ రుణాల ఈఎంఐలపై ఎలా ఉంటుందంటే? ప్రస్తుతం బ్యాంకులు మంచి పరపతి రేటింగ్ ఉన్న వ్యక్తులకు ఇచ్చే గృహ రుణాలపై కనీసం 9 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఇది 8.75 శాతానికి తగ్గనుంది. మంచి పరపతి రేటింగ్ ఉన్న ఒక వ్యక్తి 20 ఏళ్ల కాలానికి తాను తీసుకున్న రూ.30 లక్షల గృహ రుణంపై ప్రస్తుతం 9 శాతం వడ్డీ రేటు చొప్పున నెలకు రూ.26,992 ఈఎంఐగా చెల్లిస్తున్నారు. బ్యాంకులు ఈ వడ్డీ రేటును 8.75 శాతానికి కుదిస్తే ఈ ఈఎంఐ భారం రూ.26,551కు తగ్గనుంది. అంటే నెలకు చెల్లింపు భారం 1.78 శాతం (రూ.480) తగ్గనుంది.

**ఏది బెటర్:** ప్రస్తుతం గృహ రుణాలు తీసుకున్న వారి ముందు రెండు మార్గాలున్నాయి. అందులో ఒకటి తగ్గే వడ్డీ రేటుకు అనుగుణంగా ఈఎంఐల భారం తగ్గించుకోవడం. రెండోది ఈఎంఐ చెల్లింపు మొత్తాన్ని అలాగే ఉంచుకుని రుణ చెల్లింపు కాలపరిమితి తగ్గించుకోవడం. రెండో ఆప్షన్‌తో గృహ రుణం త్వరగా తీరిపోయి ఇల్లు పూర్తిగా సొంతమవుతుంది.

**ఇది ఎలాగంటే:** ఒక వ్యక్తి ఏడాది క్రితం 20 ఏళ్లల్లో చెల్లించేలా తొమ్మిది శాతం వడ్డీ రేటుతో రూ.50 లక్షల గృహ రుణం తీసుకున్నాడనుకుందాం. ఈ వడ్డీ రేటు ప్రకారం రుణ కాల పరిమితి తీరేసరికి అతడు చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం దాదాపు రూ.58 లక్షలు. ఇప్పుడు వడ్డీ రేటు అర శాతం తగ్గితే 20 ఏళ్లలో చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం రూ.50 లక్షలకు తగ్గుతుంది. పాత ఈఎంఐనే కొనసాగిస్తే చెల్లింపు కాలపరిమితి 240 నెలల నుంచి 222 నెలలకు తగ్గుతుంది. అదే వడ్డీ రేటు పావు శాతం మాత్రమే తగ్గి, పాత ఈఎంఐ కొనసాగిస్తే చెల్లింపుల కాలపరిమితి 240 నుంచి 230కి తగ్గుతుంది.

**పన్ను ఆదాను కూడా కలిపితే:** వారం రోజుల క్రితం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్లో వేతన జీవులకు రూ.12 లక్షల ఆదాయంపై జీరో ఆదాయపు పన్ను ప్రయోజనం కల్పించడంతో పాటు అద్దెల ద్వారా వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితులు పెంచారు. దీనికి తోడు గృహ రుణాలపై వడ్డీ మినహాయింపులు కూడా పెంచారు. ఆర్‌బీఐ రెపో రేటు కోతతో ఈ ప్రయోజనాలను కూడా జోడించినట్టయితే వారికి కలిగే లాభం మరింత అధికంగా ఉంటుంది.

**బ్యాంకులు ఎప్పుడు అమలుపరుస్తాయి:** ఆర్‌బీఐ రెపో తగ్గింపు చర్యకు స్పందిస్తూ బ్యాంకులు వడ్డీ రేటు తగ్గించడం అనేది ఆయా బ్యాంకులు అనుసరించే విధానాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా అయితే బ్యాంకులు కొత్త రెపో రేటుకు దీటుగా తమ రుణ, డిపాజిట్ రేట్లను సవరించేందుకు గరిష్ఠంగా రెండు వారాల వరకు సమయం పడుతుంది. రేట్ల కోత ప్రకటించిన అనంతరం బ్యాంకులు తమ లిక్విడిటీ స్థితి, నిధుల సమీకరణ వ్యయం, మార్కెట్లో పోటీ అన్నింటినీ మదింపు చేసుకుని వడ్డీ రేటు తగ్గింపు నిర్ణయం తీసుకుంటాయి.




# భారీగా పెరిగిన హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ ఫీజు!

అమెరికా ట్రంప్ సర్కార్ హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు భారీ షాకిచ్చింది. ఈ ఏడాది హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుము భారీగా పెంచేసింది. ట్రంప్ ప్రభుత్వం వీసా రుసుమును ఏకంగా 215 డాలర్లుగా పెంచింది. గతేడాది 10 మాత్రమే ఉన్న దరఖాస్తు రుసుము ఈ ఏడాది 215 డాలర్లకు పెరిగింది. కాగా, యూఎస్ సిటిజన్ షిప్, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (USCIS) వీసా రిజిస్ట్రేషన్ మార్చి 7 నుండి ప్రారంభించనుంది. ఈ రిజిస్ట్రేషన్ల దరఖాస్తు ప్రక్రియకు మార్చి 24 చివరి తేదీ.

### లాటరీ ద్వారా ఎంపిక

H1B వీసా ప్రోగ్రామ్ సమగ్రతను పెంచడానికి గత అమెరికా ప్రభుత్వం పలు సవరణలను తీసుకువచ్చింది. దీంతో వీసా రిజిస్ట్రేషన్ ఖర్చులు భారీగా పెరిగాయి. USCIS వార్షిక పరిమితి (65,000 వీసాలు)కి లోబడి ప్రతి సంవత్సరం లాటరీ ద్వారా దరఖాస్తుదారులను ఎంపిక చేస్తుంది. అయితే ఈ ఏడాది కూడా వార్షిక పరిమితికి మించి దరఖాస్తులు వచ్చే అవకాశం ఉండడంతో.. లాటరీ పద్ధతిలోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

అయితే, ఒకే వ్యక్తికి బహుల ఎంట్రీలను నివారించడానికి.. బిడెన్ పరిపాలన H-1B వీసా రిజిస్ట్రేషన్ కోసం బెనిఫిషియల్ సెంట్రిక్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. ఈ బినిఫిషియల్ సెంట్రిక్ సిస్టమ్ విధానంతో ఒక దరఖాస్తుదారుడు ఎన్ని రిజిస్ట్రేషన్లు చేసినా.. ఒక్కసారి మాత్రమే అతడి పేరు లాటరీలో నమోదు చేస్తారు. ఈ ఏడాది కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్నారు.




# త్వరలోనే ఐఫోన్ SE 4 !

ఐఫోన్ స్పెషల్ ఎడిషన్ 4' మోడల్‌ను మార్కెట్లోకి తీసుకురావడానికి సిద్ధమవుతోందని. 2016 నుంచి 2020, 2022 వరకు మూడు ఎస్ఈ మోడళ్లను విడుదల చేసింది. కాగా, వచ్చే వారంలోనే %హాజు% 4 మోడల్ లాంచ్ ఉండొచ్చని, ఈ నెలాఖరులో విక్రయాలు ప్రారంభం కానున్నాయని సమాచారం.

2022లో ఆపిల్ ఐఫోన్ ఎస్ఈ 3ను విడుదల చేసింది. 'పీక్ పర్ఫార్మెన్స్' ఈవెంట్‌లో దీన్ని పరిచయం చేసింది. అయితే తాజా ఎస్ఈ 4ను ప్రత్యేక ఈవెంట్ నిర్వహించకుండా, నేరుగా వెబ్‌సైట్ ద్వారా అందుబాటులోకి తేనున్నట్లు తెలుస్తోంది. అమెరికాతో పాటు భారత్‌లోనూ ఈ ఫోన్ ఆన్‌లైన్‌లో విక్రయించనున్నట్లు సమాచారం.

గత ఎస్ఈ మోడల్‌ను ఆపిల్ ₹43,900కి విడుదల చేసింది. అయితే కొత్త ఎస్ఈ 4 ధర మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫీచర్ల విషయానికొస్తే, కొత్త ఐఫోన్ ఎస్ఈ 4 మోడల్ ఐఫోన్ 14ను పోలి ఉంటుంది. ఇందులో హోమ్ బటన్, టచ్ ఐడీ లేకుండా.. గెశ్చర్ నావిగేషన్, ఫేస్ ఐడీ అందుబాటులోకి రానున్నాయి.

అలాగే, యూఎస్‌బీ టైప్-సి పోర్ట్‌తో పాటు, యాపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లను కలిగి ఉంటుంది. ఇందులో ఐఫోన్ 16లో వాడిన ఏ18 చిప్ ఉండొచ్చని సమాచారం. 6.1 అంగుళాల ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో రావడంతో, 4.7 అంగుళాల ఎస్ఈ 3తో పోలిస్తే ఈ ఫోన్ కొంత పెద్దగా ఉంటుంది.

## జడేజా సూపర్ అథ్లెట్..
## ఇప్పటికీ దక్కని సరైన గౌరవం : అశ్విన్



భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా గత పదేళ్లకు పైగా అన్ని విభాగాల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లోనూ సత్తా చాటాడు. తన స్పెల్‌లో 29 పరుగులకే మూడు వికెట్లు పడగొట్టాడు. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో జడ్డూ కీలకంగా మారతాడని అంతా భావిస్తున్నారు. ఈక్రమంలో టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జడ్డూకు ఇంకా గొప్ప గౌరవం దక్కాల్సిందని.. ఇంతవరకూ దక్కలేదని అభిప్రాయపడ్డాడు. "ఒక ప్లేయర్ అద్భుతంగా ఆడినప్పుడు అతడిని అభినందించడంలో మన మీడియా కూడా విఫలమవుతోంది. ఎప్పుడైతే ఓటమిని చవిచూస్తామో.. అప్పుడు మాత్రం విలన్‌గా చూపిస్తారు. జోరూట్ వంటి బ్యాటర్‌ను ఔట్ చేశాడు. అలాంటి బౌలర్‌ను ప్రశంసించాలి. జడేజా 'జాక్‌పాట్ జాంగో'లాంటోడు. ఫీల్డింగ్‌లో దూకుడుగా ఉంటాడు. బౌలింగ్ అద్భుతంగా చేస్తాడు. తీవ్ర ఒత్తిడి సమయంలోనూ బ్యాటింగ్ చేసి పరుగులు రాబట్టగలడు. ఇంత చేసినా అతడికి మాత్రం తగినంత క్రెడిట్ ఇవ్వలేకపోతున్నాం" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు. "రవీంద్ర జడేజా గిఫ్టెడ్ ప్లేయర్. నాకంటే కూడా చాలా బాగా ఆడే ఆల్‌రౌండర్. అతడు జన్మతః అథ్లెట్. ఫిజికల్ ఫిట్‌నెస్ అతడికి చాలా అడ్వాంటేజ్. లాంగాన్ నుంచి డీప్ స్క్వేర్ వరకు మైదానమంతా కవర్ చేస్తాడు. అందులో నాకెలాంటి ఆశ్చర్యం లేదు. అతడి విషయంలో అందరికంటే ఎక్కువగా నేనే సంతోషపడతా" అని అశ్విన్ తెలిపాడు.

## కెప్టెన్ ఫామ్‌లో లేకపోతే..
# జట్టుకు పెద్ద సమస్యే


**- కపిల్ దేవ్**



ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బరిలోకి దిగుతోన్న భారత జట్టుకు దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో ప్రతిఒక్క బ్యాటరూ ఫామ్‌లోకి రావాలంటూ సూచించాడు. మరీ ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌పై కపిల్ కాస్త ఆందోళన వ్యక్తంచేశాడు. గత పది ఇన్నింగ్స్‌ల్లో (అన్ని ఫార్మాట్లు కలిపి) ఒక్కసారి కూడా హాఫ్ సెంచరీ చేయలేదని పేర్కొన్నాడు. చివరిగా 2024 అక్టోబర్‌లో రోహిత్ 50ం మార్క్‌ను తాకడం గమనార్హం. ఇప్పుడు ఇంగ్లండ్‌తో తొలి వన్డేలోనూ రెండు పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. "రోహిత్ శర్మ స్టార్ ప్లేయర్. త్వరగానే ఫామ్ అందుకొంటాడని ఆశిస్తున్నా. ఇదే సమయంలో కోచ్‌కూ గుడ్‌లక్ చెబుతున్నా. జట్టు కుదురుకోవడానికి కాస్త సమయం పడుతుంది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ నాటికి సిద్ధమైపోవాలి. దేశమంతా టీమ్ ప్రదర్శన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇటీవల కాలంలో భారత్ చాలా బాగా ఆడుతోంది. కొన్నిసార్లు మాత్రం కుదురుకున్నట్లు అనిపించలేదు. ఎప్పుడైతే కెప్టెన్ పేలవ ఫామ్‌లో ఉంటాడో.. ఆ ప్రభావం జట్టు పైనా పడుతుంది. సమస్యలు ఎదురవుతాయి. టీమ్ సరిగ్గా ఆడకపోతే అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తారు. అయితే, టీ20 ప్రపంచకప్‌ను గెలిచి వచ్చాక బ్రహ్మరథం పట్టారు. అలాంటి సీన్‌ను నా జీవితంలో అప్పటివరకు చూడలేదు. వారు బాగా ఆడకపోతే విమర్శలు వెంట వస్తూనే ఉంటాయి. అందుకే, ప్లేయర్లపై మరీ ఎక్కువగా ప్రశంసలు కురిపించొద్దు. ఆ తర్వాత వచ్చే అంచనాలను తట్టుకోలేరు" అని కపిల్ తెలిపాడు.

### బుమ్రా అందుబాటులో ఉండటంపై..

వెన్నునొప్పితో బాధపడుతున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇవాళ ఎన్‌సీఏ రిపోర్ట్‌ను ఇవ్వనుంది. అతడు ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండటంపై సందిగ్ధత కొనసాగుతోంది. వీటిపై కపిల్ దేవ్‌ను మాజీ క్రికెటర్ మదన్‌లాల్ ప్రశ్నించాడు. దానికి కపిల్ సమాధానం ఇస్తూ.. "అందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. జస్‌ప్రీత్ బుమ్రా తప్పకుండా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడతాడు. గత రెండేళ్లుగా మరే ఇతర ఫాస్ట్ బౌలర్ కూడా క్రికెట్‌పై ఇంతటి ప్రభావం చూపించలేదు. గతంలో అనిల్ కుంబ్లే కూడా ఇలా ఫిట్‌నెస్ సాధించకపోతే ఆ ప్రభావం జట్టుపై పడింది. ఇప్పుడు బుమ్రా వంటి గొప్ప ప్లేయర్ కోలుకుని వస్తాడన్న ఆశాభావంతో ఉన్నా" అని వెల్లడించాడు.



## తుది జట్టులో పంత్ కష్టమేనా?
### కొత్త లెఫ్ట్‌హ్యాండర్ దొరికినట్లేనా?

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ వన్డే సిరీస్‌ను ఆడుతోంది. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం రెండో మ్యాచ్ జరగనుంది. తొలి వన్డేలో వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌కు మేనేజ్‌మెంట్ తీసుకుంది. రిషభ్ పంత్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. కేఎల్‌ను కాదని అక్షర్ పటేల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపించింది. అతడు హాఫ్ సెంచరీ సాధించి ఆకట్టుకున్నాడు. కుడి-ఎడమ కాంబినేషన్ కోసమే ఇలా చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇంగ్లండ్‌తో మిగతా వన్డేల్లోనూ.. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా పంత్‌కు తుది జట్టులో అవకాశాలు రావడం కష్టమేనని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, మిడిలార్డర్‌లో పంత్ ఉంటే ప్రత్యర్థులు కాస్త భయపడతారని.. జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడటం అతడి ప్రత్యేకతంటూ మరికొందరు కొనియాడారు. ఈక్రమంలో భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "నేను ఇంగ్లండ్‌తో తొలి వన్డే మ్యాచ్‌కు ముందు.. రిషభ్‌పంత్‌ను ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలోఉంచుకొని ప్రయత్నించాలని సూచించా. టాప్ -7 బ్యాటర్లలో తప్పకుండా ఎడమచేతివాటం ప్లేయర్లు ఉండాలి. ఇప్పుడు తొలి వన్డే తర్వాత అక్షర్ పటేల్ మంచి ఆప్షన్‌గా అనిపిస్తోంది. టెస్టుల్లోనూ అతడూ అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించాడు. వన్డేల్లోనూ స్పిన్నర్లపై ఎదురుదాడి చేస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో స్పిన్ ప్రభావం చాలా ఎక్కువగా ఉండనుంది. మిడిలార్డర్‌లో అక్షర్ పటేల్ సరిపోతాడు. దీంతో బౌలింగ్ ఆప్షన్ కూడా ఉంటుంది. కేఎల్ రాహుల్ ఇటీవల మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో తక్కువ స్కోరుకే వెనుదిరిగినంత మాత్రాన కంగారు అవసరం లేదు. ఐసీసీ టోర్నీలోనూ ప్రధాన వికెట్ కీపర్‌గా కేఎల్‌కే అవకాశం రావచ్చు. రిషభ్ పంత్‌కు ఛాన్స్‌లు తక్కువే" అని మంజ్రేకర్ వెల్లడించాడు.

## అతిగా ప్రాక్టీస్ అక్కర్లేదు..
## ఒంటరిగా ఆలోచించు
### రోహిత్‌కు బంగర్ సూచన

ఇప్పుడంతా భారత కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ ఫామ్‌పైనే చర్చ సాగుతోంది. గత పొట్టికప్‌లో అద్భుత ఆరంభాలను ఇచ్చిన సారథి.. ఆ తర్వాత నుంచి మాత్రం బ్యాటింగ్‌లో తడబాటుకు గురవుతున్నాడు. క్రికెట్ దిగ్గజం కపిల్‌దేవ్ కూడా రోహిత్ ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా భారత మాజీ కోచ్ సంజయ్ బంగర్ కీలక సూచనలు చేశాడు. మరీ ఎక్కువగా నెట్స్‌లో సాధన చేయాల్సిన అవసరం లేదన్నాడు. స్వీయ పరిశీలన చేసుకుంటే సరిపోతుందని సూచించాడు. "కెరీర్‌లో పరుగులు చేయని దశను ఇప్పుడు రోహిత్ అనుభవిస్తున్నాడు. దీని నుంచి బయటపడేందుకు అతిగా సాధన చేయాల్సిన అవసరం లేదు. దాని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చు. అందుకు బదులు రోహిత్ ఒంటరిగా కాసేపు సమయం గడపాలి. గతంలో ఆటను ఆస్వాదించిన దశను గుర్తు చేసుకోవాలి. అవసరమైతే ఆ వీడియోలను చూడాలి. అప్పుడు తన బ్యాటింగ్‌లోని లోపాలపై ఓ అవగాహనకు రావాలి. ఎక్కడ పొరపాటు చేస్తున్నానో తెలుసుకుంటే సరిచేసుకోవడం సులువు అవుతుంది. ఇలాంటివి చేస్తే ఎక్కువగా ప్రయోజనం కలుగుతుంది. ఒక్కసారి రిథమ్‌ను అందుకొంటే చాలు. అంతేకానీ, నిరాశలో కూరుకుపోకూడదు" అని బంగర్ తెలిపాడు.



**కటక్:**

చాన్నాళ్ల తర్వాత వన్డే సిరీస్‌లో టీమ్‌ఇండియా! అందులో విరాట్ కోహ్లి ఆట చూడాలని ఎంతో ఆశించారు అభిమానులు. కానీ ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో ఈ స్టార్ బ్యాటర్ ఆడకపోవడంతో వారికి నిరాశ తప్పలేదు. మోకాలి నొప్పి వల్ల అతను అనూహ్యంగా నాగ్‌పుర్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మ్యాచ్ రోజు టాస్ పడే వరకు విరాట్ గాయం గురించి ఎక్కడా చర్చే లేదు. అతను ప్రాక్టీస్‌లోనూ ఇబ్బంది పడి మోకాలికి పట్టీ చుట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో కోహ్లి గాయం పట్ల అభిమానుల్లో ఆందోళన వ్యక్తమైంది. కానీ ఆ గాయం మరీ ఇబ్బందికరమైందేమీ కాదని స్పష్టం చేశాడు టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్. కాబట్టి ఆదివారం కటక్‌లో జరిగే రెండో వన్డేలో విరాట్ ఆడబోతున్నట్లే. మరి కోహ్లి అందుబాటులోకి వస్తే తుది జట్టు నుంచి ఎవరు తప్పుకొంటారన్నది ఆసక్తికరం. తొలి వన్డేలో కోహ్లి ఆడినట్లయితే శ్రేయస్ అయ్యర్ బెంచ్‌కు పరిమితం అయ్యేవాడట. ఈ

# విరాట్ కోహ్లి వస్తే
# తప్పుకునేదెవరు?

విషయాన్ని శ్రేయసే స్వయంగా తెలిపాడు. అయితే నాగ్‌పుర్‌లో అతను మెరుపు అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. కాబట్టి తనపై తర్వాతి మ్యాచ్‌కు వేటు వేసే పరిస్థితి లేదు. కాబట్టి గురువారమే వన్డే అరంగేట్రం చేసిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ (%ఝుంష్ట్రుంజఱ ఝీఱఅంఝుశ్రీ%)నే పక్కన పెట్టే అవకాశముంది. తన తొలి మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌ను ఆత్మవిశ్వాసంతో ఆరంభించినప్పటికీ.. 15 పరుగులకే వెనుదిరిగాడు. శ్రేయస్ విఫలమై ఉంటే జైస్వాల్‌కు ఇంకో అవకాశం దక్కేదేమో. కానీ ఇప్పుడు అతణ్ని తప్పించడం భావ్యం కాదు. కాబట్టి అరంగేట్రం చేసిన తర్వాతి మ్యాచ్‌లోనే జైస్వాల్‌పై వేటు తప్పదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కెరీర్ చరమాంకంలో ఉన్నారు కాబట్టి 23 ఏళ్ల జైస్వాల్‌కు భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు లభిస్తాయనడంలో సందేహం లేదు. ఇప్పటికే టెస్టు జట్టులో కుదురుకున్న అతను.. నిలకడగా ఆడితే పరిమిత ఓవర్ల క్రికెట్లోనూ కీలక ఆటగాడిగా ఎదిగే అవకాశముంది.

## అయ్యర్‌కు సుస్థిర స్థానం లేకపోవడమేంటి?
### దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్



**కటక్:** శ్రేయస్ అయ్యర్‌కు భారత వన్డే, టీ20 జట్లలో సుస్థిర స్థానం లేకపోవడం పట్ల ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్ తో తొలి వన్డేలో శ్రేయస్ 36 బంతుల్లోనే 59 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌కు శ్రేయస్ తుది జట్టులో ఉండాల్సింది కాదు. కోహ్లి గాయపడి మ్యాచ్‌కు దూరం కావడంతోనే తనకు అవకాశం లభించినట్లు స్వయంగా శ్రేయసే వెల్లడించాడు. ఈ నేపథ్యంలో పాంటింగ్ మాట్లాడుతూ.. "భారత జట్టుకు చాన్నాళ్లుగా శ్రేయస్ దూరంగా ఉన్నాడంటే నాకు ఆశ్చర్యం కలుగుతోంది. అతను 2023 వన్డే ప్రపంచకప్‌లో గొప్ప ప్రదర్శన చేశాడు. నిలకడగా రాణిస్తూ మిడిలార్డర్లో ఓ స్థానాన్ని తన సొంతం చేసుకున్నాడనే అనుకున్నా. అతడికి గాయమైన మాట వాస్తవం. కానీ పునరాగమనంలో దేశవాళీల్లో చక్కటి ప్రదర్శన చేశాడు" అని చెప్పాడు. ఇన్నేళ్లు దిల్లీకి కోచ్‌గా ఉన్న రికీ పాంటింగ్ ఈ ఏడాది పంజాబ్ శిక్షకుడిగా వ్యవహరించనున్న సంగతి తెలిసిందే. వేలంలో రూ.26.75 కోట్లకు అదే ఫ్రాంఛైజీకి సొంతమైన శ్రేయస్.. జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు.



# సమాధానం మీరే చెప్పాలి..
## కేసీఏ షోకాజ్ నోటీసుపై శ్రీశాంత్ ఫైర్

కేరళ క్రికెట్ అసోసియేషన్‌కు, భారత మాజీ క్రికెటర్ శ్రీశాంత్‌కు మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. సంజు శాంసన్‌కు మద్దతుగా మాట్లాడిన శ్రీశాంత్‌కు షోకాజ్ నోటీసును కేసీఏ జారీ చేసింది. దానిపై స్పందించిన శ్రీశాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాడు. తనపై వచ్చిన ఫిక్సింగ్ స్కాండల్ అంశాన్ని తీసుకురావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించాడు. "భారత జట్టుకు ఆడాలనే ప్రతీ క్రికెటర్ కలకు మద్దతుగా నిలుస్తా. అంతేకానీ, వారిని అణగదొక్కేవారితో కలిసి ఉండను. న్యాయం, ధర్మం, విధిపై నాకు నమ్మకం ఉంది. కేరళ క్రికెట్ సంఘం ప్రభావంతో కీలకమైన అంశంపై చర్చ జరగదేమోననే ఆందోళన నాకుంది. ఎవరైతే నా పరువుకు భంగం కలిగేలా ప్రెస్ స్టేట్‌మెంట్‌ను విడుదల చేశారో.. వారు త్వరలోనే సమాధానం ఇవ్వాల్సిఉంటుంది. ఎప్పటికీ ప్లేయర్లకు మద్దతుగా మాట్లాడుతూనే ఉంటా" అని శ్రీశాంత్ స్పష్టం చేశాడు.

### కేసీఏ స్టేట్‌మెంట్ ఏంటంటే?

సంజు శాంసన్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో అవకాశం కల్పించకపోవడంపై భారత మాజీ క్రికెటర్ శ్రీశాంత్ అసహనం వ్యక్తంచేశాడు. ఇప్పుడదే కేరళ క్రికెట్ సంఘం నోటీసు జారీ చేయడానికి కారణమైంది. "శ్రీశాంత్ ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటూ జైలుకు వెళ్లినప్పుడు.. కేసీఏ అధికారులు అతడికి మద్దతుగా నిలిచారు. అప్పుడు క్రిమినల్ కేసును క్వాష్ చేయడంతో ఫిక్సింగ్ కేసు నుంచి బయటపడ్డాడు. అప్పుడు మేం అతడికి సహాయమందించాం. కాబట్టి, ఇతర ప్లేయర్ల సంరక్షణ విషయం శ్రీశాంత్‌కు అవసరం లేదు" అని కేసీఏ ప్రకటనలో పేర్కొంది.

## ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్ పోరు..
### ఉపఖండం నుంచే మూడు : షోయబ్ అక్తర్



కేవలం పదకొండు రోజుల్లోనే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ మెగా టోర్నీ మ్యాచ్‌లు మొదలుకానున్నాయి. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీలో భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఎనిమిది జట్లలో సెమీస్‌కు చేరే నాలుగు టీమ్‌లపై పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ తన విశ్లేషణను వెల్లడించాడు. వన్డే ప్రపంచకప్ విజేత ఆస్ట్రేలియాను తన తొలి జాబితాలో చేర్చకపోవడం గమనార్హం. నాలుగో జట్టు ఏంటనేది వెల్లడించలేదు. ఆసీస్ ఏమైనా వైల్డ్ కార్డు ఎంట్రీతో సెమీస్‌కు చేరొచ్చేమోనని అభిప్రాయపడ్డాడు. "అఫ్గానిస్థాన్ కాస్త పరిణితి ప్రదర్శిస్తే ఆ జట్టు సెమీస్‌కు చేరడం ఖాయమే. ఇక ఈ జాబితాలో భారత్, పాకిస్థాన్ ఉంటాయి. ఉపఖండం నుంచే మూడు టీమ్‌లు సెమీస్‌కు చేరే అవకాశాలు ఎక్కువ. ఫిబ్రవరి 23న భారత్‌పై పాక్ విజయం సాధిస్తుందని భావిస్తున్నా. మళ్లీ ఫైనల్‌లోనూ ఇరు జట్లు తలపడొచ్చు. ఇక నాలుగో టీమ్ గురించి ఇప్పుడే చెప్పలేను. ఆస్ట్రేలియా మాత్రం సెమీస్‌కు చేరడం కష్టమే" అని అక్తర్ వెల్లడించాడు.

### పాక్ జెర్సీ ఆవిష్కరణ..
### ఐసీసీ ప్రమోషనల్ వీడియో

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆతిథ్య పాకిస్థాన్ తమ జెర్సీని ఆవిష్కరించింది. లాహోర్‌లో జరిగిన కార్యక్రమంలో పాక్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్, షహీన్ షా అఫ్రీది పాల్గొన్నారు. ప్రమోషనల్ వీడియోను పీసీబీ విడుదల చేసింది. ఈ వీడియోలో పాక్ పురుష క్రికెటర్లే కాకుండా.. మహిళా ప్లేయర్లు ఫాతిమా సనా, సదియా ఇక్బాల్ కూడా ఇందులో ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి కూడా ఛాంపియన్స్ ట్రోఫీ అధికారిక సాంగ్‌ను రిలీజ్ చేసింది. పాకిస్థానీ ప్లేబ్యాక్ సింగర్ అతిఫ్ అస్లామ్ ఆలపించాడు. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఒక గ్రూప్ కాగా.. అఫ్గానిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా మరో గ్రూప్‌లో తలపడతాయి.

### కొందరు వ్యక్తులను నమ్మి మోసపోయా..
## డబ్బు నష్టపోయా : తమన్



వరుస సినిమాలతో టాలీవుడ్‌లో రాణిస్తోన్న సంగీత దర్శకుల్లో తమన్ ఒకరు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన కెరీర్ గురించి కీలక విషయాలు పంచుకున్నారు. ఇన్నేళ్ల కెరీర్‌లో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని అన్నారు. కొందరు వ్యక్తులను నమ్మి మోసపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని చెప్పారు. "జీవితంలో ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో కొందరు వ్యక్తులను నమ్మి మోసపోతారు. నాక్కూడా అలాంటి అనుభవాలు ఉన్నాయి. ఎంతోమందిని నమ్మా. వారు నాకు వెన్నుపోటు పొడిచారు. నాముందు మంచిగా ఉండేవాళ్లు. బయటకు వెళ్లి నా గురించి చెత్తగా మాట్లాడేవారు. ఎంతో డబ్బు పోగొట్టుకున్నా. ఇలాంటి ఎన్నో ఒడుదొడుకుల నుంచి పాఠాలు నేర్చుకున్నా" అని తమన్ అన్నారు. "నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. వర్క్‌లైఫ్‌లో ఒత్తిడికి గురైనప్పుడు వెంటనే గ్రౌండ్‌లోకి అడుగుపెడతా. అదే నాకు ప్రశాంతత ఇస్తుంది. మాకంటూ ఒక స్పెషల్ టీమ్ ఉండాలని.. స్టార్ క్రికెటర్లు ఆడిన మైదానంలో ఆడాలని.. ఎన్నో ఆశలు ఉండేవి. ఆ విషయంలో ఎనిమిదేళ్ల క్రితం వరకూ బాధపడ్డా. సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌లో భాగం కావడంతో ఆ బాధ కూడా తీరిపోయింది. మా టీమ్‌తో కలిసి పేరుపొందిన మైదానాల్లో మ్యాచ్‌లు ఆడుతున్నందుకు సంతోషంగా ఉంది" అని తెలిపారు. 'ఓజీ' సినిమా గురించి మాట్లాడుతూ.. పవన్‌కల్యాణ్‌ను ఎలా చూడాలనుకుంటున్నారో ఈ సినిమాలో అలా చూస్తారని చెప్పారు. "ఇదొక న్యూక్లియర్ బాంబ్. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు. మ్యూజిక్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

# అదరగొడుతోన్న 'తండేల్'..
## మొదటిరోజు కలెక్షన్స్ ఎంతంటే!



నాగచైతన్య సాయిపల్లవి నటించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'తండేల్'. పాటలు, డైలాగులతో భారీ అంచనాలు నెలకొల్పిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకువచ్చింది. హిట్ టాక్‌ను సొంతం చేసుకొని మంచి వసూళ్లను తన ఖాతాలో వేసుకుంటోంది. ఓవర్సీస్ బాక్సాఫీస్ వద్ద తొలిరోజు భారీ కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో మొదటిరోజు ఈ చిత్రం 3 లక్షల 50వేల డాలర్లకు పైగా గ్రాస్ వసూలుచేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. 'అలలు మరింత బలపడుతున్నాయి' అని క్యాప్షన్ పెట్టింది. దీంతో త్వరలోనే హాఫ్ మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటేస్తుందని అభిమానులు అనుకుంటున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం మొదటి రోజు రూ.21కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు నిర్మాణసంస్థ తెలిపింది. బుక్‌మై షోలో 24 గంటల్లో సుమారు 2 లక్షలకు పైగా 'తండేల్' టికెట్స్ అమ్ముడయ్యాయి. అలాగే ట్రెండింగ్‌లో కొనసాగుతున్నట్లు సంస్థ తెలిపింది. చందూ మొండేటి దర్శకత్వంలో నాగచైతన్య, సాయిపల్లవి నటించిన ఈ సినిమాలోని భావోద్వేగ సన్నివేశాలకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. రాజుగా నాగచైతన్య, సత్య పాత్రలో సాయి పల్లవి జీవించేశారు. వీరి మధ్య హృద్యమైన ప్రేమని ముడిపెడుతూ, దానికి సినిమా టిక్ హంగుల్ని జోడించి తెరపైన ఆసక్తిని రేకెత్తించడంలో దర్శకుడు విజయవంతమయ్యారు. నాయికానాయకల మధ్య కెమిస్ట్రీ, ఆ ఇద్దరి నటన, విజువల్స్, సంగీతం కలిసి సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లాయి. దీంతో మంచి వసూళ్లను సొంతం చేసుకుంటోంది.



## రియల్ లైఫ్‌కి అర్థం చెబుతున్న ఐశ్వర్య

హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'రాంబంటు' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. 'కౌసల్య కృష్ణమూర్తి' సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో నటించినప్పటికీ అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. అయితే రీసెంట్‌గా అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో మాత్రం ఫుల్ పాపులారిటీ తెచ్చుకుంది. ఇక వెంకటేష్ హీరోగా నటించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కూడా నటించింది. ఇక దీనిని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మించారు. అయితే ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజ్ అయి.. బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో పాటు కలెక్షన్ల పరంగా ట్రెండ్ సెట్ చేస్తుంది. ఇక ఈ సినిమాలో ఐశ్వర్య రాజేష్ నలుగురు పిల్లల తల్లిగా, వెంకటేష్ భార్య నటించిందన్న సంగతి తెలిసిందే. ఆమె నటనకు తెలుగు ఆడియన్స్ ఫుల్ ఫిదా అయ్యారు. ప్రస్తుతం సంక్రాంతికి వస్తున్నాం మూవీ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తుంది ఈ బ్యూటీ.. అలాగే నిత్యం సోషల్ మీడియా లోనూ యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఐశ్వర్య తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో రెడ్ కలర్ లెహంగా వేసుకుని హెయిర్ లీవ్ చేసుకుని హాట్ మిర్చిలా ఫొటోస్‌కి స్టిల్ ఇచ్చింది. అంతే కాకుండా వీటికి.. 'లైఫ్ బ్యాలెన్స్ అనేది పట్టుకోవడం అండ్ వదిలేయడం పై ఆధారపడి ఉంటుంది' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారగా.. రెడ్ డ్రెస్‌లో హీట్ పెంచుతున్నావు ఐశ్వర్య అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## ఆకట్టుకుంటున్న జాన్వీ కపూర్ పోస్ట్

అతిలోక సుందరి తనయురాలు, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మత్తెక్కించే కళ్ళతో మెస్మరైజ్ చేస్తున్న ఈ భామ రీసెంట్‌గా యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన 'దేవర' మూవీలో నటించి మెప్పించింది. ఈ సినిమాతోనే ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయింది. ఇక ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల పరంగా భారీగా వసూలు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన నటిస్తోంది. దీనిని డైరెక్టర్ బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్నారు. అలాగే నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ లేటెస్ట్ ఫొటోలతో, తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ బ్యూటీ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజాగా జాన్వీ కపూర్ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. అందులో వైట్ శారీ కట్టుకుని వివిధ భంగిమల్లో ఫొటోస్‌కి స్టిల్ ఇచ్చింది. ఇక వాటికి..'సుందరి తన సహజ ఆవాసంలో' అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ ఫొటోలు కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కాగా జాన్వీ 'పరమ్ సుందరి' అనే మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్నారు. ఇక ఆ సినిమా ప్రమోషన్లలో భాగంగానే ఆ బ్యూటీ ఈ ఫొటోస్ షేర్ చేసినట్లు తెలుస్తోంది.



## విజయ్‌దేవరకొండ, రష్మిక బ్రేకప్



గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తునే ఉన్నారు. అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తునే ఉన్నాయి. ఆ మధ్య విజయ్ దేవరకొండ, రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫొటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు. ఇదిలా ఉంటే రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయనే చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. రష్మిక ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో నేను దయను దానితో వచ్చే ప్రతిదాన్ని ఎంచుకుంటాను. మనమందరం ఒకరికొకరు తోడుగా ఉందాం అంటూ చెప్పుకొచ్చింది. రష్మిక కాలుకు ఇటీవల గాయం అయింది. ఇటువంటి సమయంలో విజయ్ దేవరకొండ ఆమె పక్కన లేకపోవడంతోనే రష్మిక ఇలాంటి పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## టైటిక్ కోసం రాజమౌళి కసరత్తు



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.

## ఇండియా సినిమాలకు దక్కని అవార్డులు

సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. శాంటా మోనికాలోని బార్కర్ హ్యాంగర్‌లో క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక వేదికైంది. వివిధ భాషలకు చెందిన చిత్రాలు వివిధ కేటగిరీల్లో పోటీపడగా వాటిలో కొన్ని సినిమాలు విజేతలుగా నిలిచి అవార్డులు సొంతం చేసుకున్నాయి ఈ అవార్డుల్లో సమంత, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన 'సిటడెల్ : హనీ బన్నీ' వెబ్ సిరీస్ పోటీపడింది. ఉత్తమ విదేశీ భాష సిరీస్‌ల జాబితాలో నామినేట్ అయిన 'సిటడెల్' అవార్డును గెలుచుకోలేకపోయింది. దీనిపై 'స్క్విడ్ గేమ్2' ఉత్తమ విదేశీ భాషా సిరీస్‌గా అవార్డును సొంతం చేసుకుంది. దీంతో స్క్విడ్ గేమ్ బృందానికి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' కూడా ఉత్తమ విదేశీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో పోటీపడింది.

## మా చిత్రానికి 'ఎ' సర్టిఫికేట్ : విశ్వక్‌సేన్

'లైలా' చిత్రానికి సెన్సార్ బోర్డు 'ఎ' సర్టిఫికేట్ ఇచ్చిందని నటుడు విశ్వక్‌సేన్ తెలిపారు. తమ చిత్రానికి ఆ సర్టిఫికేట్ ఎందుకు వచ్చిందో సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులకు తెలుస్తుందని ఆయన అన్నారు. పూర్తిస్థాయిలో యూత్‌ను అలరించేలా తాము ఈ సినిమాను తెరకెక్కించామని తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ సినిమా ఎంపికపై స్పందించారు. "కథల ఎంపిక విషయంలో నేను ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటా. ప్రతి సినిమాతో ఎక్కువమంది ప్రేక్షకులను అలరించాలనేది నా అభిప్రాయం. ఆమేరకు విభిన్నమైన కథలనే ఎంచుకుంటున్నా. ప్రేక్షకులు కూడా నా సినిమాలు రొటీన్‌గా ఉంటే చూడటానికి ఆసక్తి చూపించడం లేదు. దర్శకుడు రామ్ నారాయణ్ 'లైలా' కథ చెప్పినప్పుడు నేను నవ్వుతూనే ఉన్నా. తప్పకుండా ఈ సినిమా చేయాలి. ఆడియన్స్‌కు నచ్చుతుందని భావించా. కాకపోతే లేడీ గెటప్ అనేసరికి కాస్త ఆలోచించా. లేడీ గెటప్ వేయడం అంత సులభం కాదని సెట్‌కు వెళ్లాక అర్థమైంది. నా లుక్‌కు సంబంధించి ఒక టీమ్ వర్క్ చేసింది. మూడు రకాల గెటప్స్ ప్రయత్నించి.. చివరకు సినిమాలో చూస్తున్న లుక్‌ను ఫైనల్ చేశాం. వ్యాక్సింగ్ చేయించుకున్నా. గోళ్లు పెంచుకున్నా. ఆ పోర్షన్ షూట్ పూర్తయ్యేవరకూ వాటిని కత్తిరించలేదు. రెండు రోజులు ఇబ్బందిగా అనిపించింది. తర్వాత అలవాటు చేసుకున్నా" అని విశ్వక్ తెలిపారు. 'మెకానిక్ రాకీ' తర్వాత విశ్వక్ సేన్ నటించిన చిత్రమే 'లైలా'. ఇందులో ఆయన తొలిసారి లేడీ గెటప్‌లో కనిపించారు. బ్యూటీ ప్లార్లర్ నడిపే సోనూ మోడల్ ఉన్నట్టుండి 'లైలా'గా ఎలా మారాడు? అతడికి ఎదురైన సవాళ్లు ఏమిటి? అనే ఆసక్తికర అంశాలతో ఈ సినిమా రూపొందినట్లు తెలుస్తోంది. రామ్‌నారాయణ్ దర్శకత్వం వహించారు. ఆకాంక్షశర్మ కథానాయిక. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 14న ఇది విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆదివారం సాయంత్రం ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక జరగనుంది.




Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463